ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 285 పేజీలు: 08+4 వెల: 6.50

16, 17న మహారాష్ట్రలో పవన్ ఎన్నికల ప్రచారం 2లో
గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరికి వాయిదా

## ఆరు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులకు శ్రీకారం

### -మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడి


మంగళవారం సచివాలయంలో వివరాలు వెల్లడిస్తున్న మంత్రి జనార్ధన్ రెడ్డి

**సచివాలయం, నవంబరు 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో 6గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల ఫిజిబులిటి స్టడి కోసం రూ.2.27కోట్ల నిధులు విడుదల చేయనున్నామని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. కుప్పం.శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలులో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు చేసేమన్నారు. ఎయిర్ పోర్టు అధార్టి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9అంశాలపై అధ్యాయనం చేశామన్నారు. ఏపిలో అదనంగా మరో 6గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా..ఆ యా ప్రాజెక్ట్ల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్ పోర్టు అధార్టి ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాని ౖ కోరడం జరిగింది. దీనికి సంబంధించి కుప్పంలో 1501ఎకరాలు, నాగార్జునసాగర్ 1670 ఎకరాలు, తాడేపల్లిగూడెం 1123ఎకరాలు,శ్రీకాకుళం 1383 ఎకరాలు, తుని అన్నవరం 787ఎకరాలు,ఒంగోలు 657ఎకరాలు ఎయిర్‌పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగిందన్నారు.మొత్తంగా ఈ 6ఎయిర్‌పోర్టులకు కలపి దాదాపుగా రూ.2.27కోట్లు వ్యయం అవుతుందన్నారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ.2.27కోట్లతో ఈ 6ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్య >>2

# తిరుగులేని శక్తిగా ఎపి

### పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో ముందంజ

### విశాఖలో కొత్తగా ఐటి అభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు టాటా కంపెనీల అంగీకారం

### కొత్త ఆవిష్కరణలకు వేదికగా ఉంటాం: సిఎం చంద్రబాబు


సిఎం చంద్రబాబు నాయుడుతో టాటా కంపెనీల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ దృశ్యం

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** టూరిజం, ఇండస్ట్రీరంగాల్లో ఏపీని తిరుగులేని శక్తిగా ఆవిష్కరింపచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇందుకు వివిధ రంగాల నుండి ప్రభుత్వానికి సహకారం లభిస్తోందన్నారు. పర్యాటకం, పారిశ్రామికాభివృద్ధికి అండగా ఉండేందుకు రాష్ట్రంలో మరో తాజ్, వివాంతా, గేట్ వే, సెలెక్టియన్స్, జింజర్ లాంటి 20 హోటల్స్ ఏర్పాటుకు టాటా సంస్థలకు చెందిన ఇండియన్ హోటల్స్ ముందుకు వచ్చింది.
విశాఖలో కొత్తగా ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని టాటా కంపెనీల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో టాటా గ్రూపు ఒక ముఖ్య వాటాదారుగా కొనసాగుతుందన్నారు. ఎపి అభివృద్ధికోసం నిర్మాణాత్మక బ్లూప్రింట్‌ను రూపొందించడానికి పారిశ్రామికవేత్తలు చేతులు కలిపారని మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలు, చిన్న పరిశ్రమల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి, తయారీపై కేంద్రీకృత చర్చలు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని >>2

## బయోగ్యాస్‌పై రిలయెన్స్‌తోనూ ఒప్పందం

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడుల సాధనలో ఎపి జోరు మీద ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక పాలసీలు సత్ఫలితాలను ఇస్తున్నాయని సిఎం అభిప్రాయ పడ్డారు. ఎపిలో రూ.65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఎంవోయూ జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా >>2

# సభలో పద్ధతులు తెలుసుకోండి

### తొలిసారి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పట్ల శాసనసభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు నిరంతం దృష్టి పెట్టి ఉంచాలని సిఎం చంద్రబాబు నాయుడుఅన్నారు. వారు నిరంతరం ప్రతి అంశాన్ని నేర్చుకుంటూనే ఉండాలన్నాకు.రాష్ట్రంతో పాటు కేంద్ర ఆర్థిక ప్రణాళికలో నిధుల కేటాయింపులపై అధ్యయనం చేయాలన్నారు.పనిచేయాలనే ఆసక్తిఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు.అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ వంటి అవకాశాలపై వర్క్ షాప్‌లో శిక్షణ ఇచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి...మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తాం. ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు...నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలి.
అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి అన్నారు. నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచాను...1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను...4సార్లు సిఎంఅయ్యాను.వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది. మొన్నటి ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేశాయి. చాలామంది >>2

## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ కృష్ణరాజు



**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ఉపసభాపతిగా ఉండి టిడిపి రఘురామ కృష్ణరాజు పేరును సిఎం చంద్రబాబు ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీఏ పక్ష ఎంఎల్ఎల సమావేశంలో రఘురామరాజును డిప్యూటీ స్పీకరుగా నియమించాలనే ప్రస్తావన రాగానే మొత్తం శాసనసభా పక్షం సభ్యులు అందుకు స్పందన కరతాళ >>2

## అసెంబ్లీ చీఫ్ విప్‌గా జిఆర్ ఆంజనేయులు

### మండలి చీఫ్‌గా పంచుమర్తి అనురాధ

### అసెంబ్లీలో ఒక చీఫ్ విప్,15మంది విప్‌లు

### మండలిలో ఒక చీఫ్, ముగ్గురు విప్‌లు


అసెంబ్లీ చీఫ్ విప్ జిఆర్ ఆంజనేయులు

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ, శాసన మండలి చీఫ్ విప్, విప్‌లు ఎన్డీఎప్రభుత్వం ఖరారు చేసింది.మొత్తం రాష్ట్ర అసెంబ్లీలో ఒక చీఫ్ విప్, 15మంది విప్‌లు ఖరారు చేసారు. అసెంబ్లీ చీఫ్‌విప్‌గా జీవీ ఆంజనేయులు, విప్‌లుగా టిడిపినుంచి బెందాళం అశోక్, బోండా ఉమామహేశ్వరరావు, దాట్ల సుబ్బరాజు, యన >>2




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

**AUTHORISED DEALERS: RAYALSEEMA: JAYALAKSHMI:** (ANANTHAPUR) CALL: 9456615555 **SRI DURGA:** (ANANTHAPUR) CALL: 9573488873. **ADARSHA:** (KURNOOL) CALL: 9703492222. **MSA:** (KURNOOL) CALL: 9100907770. **BHARGAVI:** (TIRUPATI) CALL: 9248709123. **VISHNU:** (TIRUPATI) CALL: 8008080852. **E-OUTLET: BHARGAVI:** (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. **MSA:** (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. **SRI DURGA:** (HINDUPUR) CALL: 9573688815. **VISHNU CARS:** (NAGARI) CALL: 7842230888. (PILERU) CALL: 6309038666. (PALAMANERU) CALL: 9154983857.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard fitment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.

13-11Pg3exHMNWJQERCL.qxd:13-11Pg3exHMNWJQERCL.qxd 13/11/24 11:27 PM Page 1



### మహిళల ఆర్థిక సహకారానికి బడ్జెట్‌లో

# రూ.3,341.82 కోట్లు



**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆడబిడ్డ నిధికి భారీగా నిధులు కేటాయించింది.19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు నెలకు రూ.పదహేను వందల (రూ.1,500) చొప్పున ఆర్థికసాయం అందిస్తామని కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో ప్రకటించాయి. సూపర్‌సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో కీలక హామీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించింది. ఈ పథకానికి అప్పట్లో ఆడబిడ్డ నిధి అనే సేరు .పెట్టాటరు.తాజాగా మహిళాశక్తిగా నామకరణం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. మహిళలకు ఆర్థిక సహకారం పేరుతో ఆయా వర్గాలకు చెందిన వారికి 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.3,341.82 కోట్లు కేటాయించింది. బీసీ మహిళలకు రూ.1099.78 కోట్లు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రూ.629.37 కోట్లు, మైనారిటీలకు రూ.83.79 కోట్లు, ఎస్సీ మహిళలకు రూ.1198.42 కోట్లు, గిరిజన మహిళలకు రూ.330.10 కోట్లు ప్రతిపాదించింది. జెండర్ బడ్జెట్‌లో ఈ నిధుల్ని ప్రత్యేకంగా చూపించింది.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మెకాలం వేతనాలు

**విజయవాడ నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు విడుదల చేసిందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది సర్కార్ ఈ మేరకు అంగీకారం తెలిపారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ . అయితే గత ప్రభుత్వ హయాంలో 20 డిసెంబర్ 2023నుండి 10 జనవరి 2024 వరకు 21 రోజులు సమ్మెలో పాల్గొన్నారు కేజీబీవీలలో పనిచేసే ఉద్యోగులు ఇక ఈ సమ్మె తర్వాత కాంట్రాక్ట్స్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని 23 శాతం పెంచుతూ జనవరి 2024 లో ప్రభుత్వ మెమో విడుదల చేసింది.

2019కు ముందు గౌరవ వేతనం పెంచని వాళ్లకు 23శాతం మేర పెంచారు. అయితే 21 రోజులు సమ్మె కాలానికి గానూ వేతనం చెల్లించాల్సిందిగా మంత్రి నారా లోకేశ్ ని కోరారు. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయూస్ ఫెడరేషన్ దీనికి మంత్రి నారా లోకేశ్ అంగీకారం తెలిపారు. ఆ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ వేతనాలు విడుదల చేస్తూ శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీజేపి కూటమి ప్రభుత్వం.

# తిరుమల సమాచారం

## నేడు కైశికద్వాదశి ఆస్థానం

### - ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వం స్వామిగా అవతరించారని, కార్తీకమాసంలో వచ్చే ద్వాదశిని పవిత్రమైన కైశికద్వాదశిగా పేర్కొన్నారు. నేటి వేకువజామున కైశికద్వాదశి ఆస్థానం ఆలయంలో జరగనుంది.నేడు సూర్యోదయానికి ముందే ఆలయంలో కొలువైన శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాస మూర్తి ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు వేంచేపుచేసి మాఢవీధుల్లో ఊరేగిస్తారు. ఏడాదిలో ఒక్క కైశికద్వాదశిరోజు మాత్రమే ఈ ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయంలోపల బుధవారం ఉదయం 6గంటల నుండి 7.30వరకు ఆస్థానం పురాణపారాయణం నిర్వహిస్తారు.

## 17న తిరుమలలో కార్తికవనభోజనం

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసం పురస్కరించుకుని కలియుగ వైకుంఠం తిరుమలలో 17వతేదీ ఆదివారం కార్తీకవనభోజనాన్ని టిటిడి నిర్వహిస్తోంది. తిరుమలలో పార్వేటమండపం సమీపంలో ఉసిరిచెట్ల మధ్య ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పరిపాటి. ఆ రోజు ఉదయం ఆలయం నుండి మలయప్పస్వామి చిన్న గజవాహనంపై, శ్రీదేవిభూదేవి అమ్మవారుప్ల పల్లకీపై ఊరేగింపుగా బయలుదేరి పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం చేరుకుంటారు. ఉదయం అక్కడ ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం కార్తీకవనభోజన కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంతో ఆలయంలో జరిగే ఆర్జితసేవలు రద్దుచేసింది.

## 15న దత్తక్షేత్రంలో రుద్రహోమం

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకపౌర్ణమి సందర్భంగా 15వతేదీ శుక్రవారం నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలోని అవధూత శ్రీదత్తాత్రేయ మందిరంలో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేక సహిత రుద్రహోమం నిర్వహిస్తున్నారు. దత్తమందిరం ఆలయం ప్రాంగణంలో ఉదయం 8గంటలకు జరిగే ఈ రుద్రహోమంలో పాల్గొనే భక్తులు నేరుగా రావచ్చున్నారు.

ఇంకా హోమంలో పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు 9908973699, 6302616897 నంబర్లకు సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## 'కన్నప్ప' చిత్రం డిసెంబర్‌లోనే

### - తిరుమలలో నటుడు మంచు విష్ణు



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** భక్తిరసచిత్రం కన్నప్ప విడుదల ఇంకా ఆలస్యమవుతుందని, డిసెంబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు సినీనటుడు మంచు విష్ణు తెలిపారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం జరుగుతుందన్నారు. సినీనటుడు మంచు విష్ణు మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి రావడంతో టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజ్యాంగ వాక్కుల కోసం మాదిగలు ఐక్య పోరాటాలను చేయాలి :

### ఉత్తర కోస్తాంధ్రజిల్లాల ఎమ్మార్పీయస్ అధ్యక్షుడు యం.సుబ్బారావు




రాజవొమ్మంగిలో పాత్రికేయులతో మాట్లాడుతున్న యం.సుబ్బారావు

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త** రాజ్యాంగ హక్కులను పొందాలంటే మాదిగలు ఐక్యపోరాటాలను చేయాలని ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల ఎమ్మార్పీ యస్ అద్యక్షులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు పిలుపు నిచ్చారు. మంగళవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా రాజవొమ్మంగి ఆండ్‌బి అతిథిగృహ ఆవరణలో జిల్లా ఎమ్మార్పీయస్ సమావేశం జిల్లా అద్యక్షులు నిడమర్తి చినబాబు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి మద్ధత్తుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ కమిటీని వేయడం, వర్గీకరణ తదుపరే ఉద్యోగాలు భర్తీ అని ప్రకటించడం హార్షణీయమని అన్నారు. బ్రిటిషు కాలంలో నుండి అల్లూరి జిల్లాలో మాదిగలు ఉన్నారన్నారు. 1970సం. చట్టానికి ముందు ఏజెన్సీలో గల మాదిగలను కొండమాదిగలుగా గుర్తిస్తూ జీవో విడుదల అయినట్లు ఆరోపించారు. కాని నేటికీ మాదిగలుగానే జీవనాలను వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మాదిగలకు అందించడంలో ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.2016సం.లో ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ రంపచోడవరం, దేవీపట్నం మండలాల్లో పర్యటించారన్నారు. వారికి ఉండటానికి ఇళ్ళు, రుణాలను ఇవ్వాలని మందకృష్ణ మాదిగ అన్నారన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు గడువు పెంపు

**విజయవాడ,నవంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు 2024- 25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసింది.ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్నంది. అక్టోబర్ 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవగా.. తుది గడువు నవంబర్ 11వ తేదీతో ముగిసింది. తాజాగా ఈ గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును నవంబర్ 21వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కృతిక శుక్లా ప్రకటన జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 5వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఇక ఇంటర్మీడియల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి నిర్వహించే అవకాశం ఉంది. ఫిబ్రవరి రెండోవారంలో ప్రాక్టికల్స్ ఉంటాయి. వీటితోపాటు నైతికత, మానవ విలువలు, పర్యావరణ పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉంది.

## వన్యకుల క్షత్రియుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి సవిత



వన్యకుల క్షత్రియ నాయకులతో మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను నూతనంగా నియమితులైన ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను సీఆర్ రాజన్ మంగళవారం కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని, ప్రభుత్వ కార్యాక్రమాలను, పథకాలను ప్రజల్లో తీసుకెళతానని మంత్రికి వివరించారు. వన్యకుల క్షత్రియుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన సీఆర్ రాజన్ కు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమందించే పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని రాజన్ కు మంత్రి సవిత సవిత సూచించారు. అనంతరం మంత్రి సవితను రాజన్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరబ్ దేశాల శిక్షలు, చట్టాలు చెప్పి భయపెడుతున్నారు

### మాజీమంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పులి మీద స్వారీ చేస్తున్నాడనీ ఆ పులి మిమ్మల్నే తింటుందని వైసీపీ సీనియర్ నేత గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోషల్ మీడియాపై కక్ష్య గట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియాను చిందర వందర చేయాలని చంద్రబాబు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీకి చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టులను అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. సుధారాణి ఆమె భర్త ఎక్కడికో తీసుకువెళ్లిపోయారని అన్నారు. సోషల్ మీడియాలో ఏం పోస్టులు పెట్టారు అనేది నిర్ణయించేది పోలీసులు కాదు అందుకు న్యాయస్థానాలు ఉన్నాయన్నారు. వర్రా రవీంద్రారెడ్డిని సుధారాణిని అర్ధరాత్రి న్యాయమూర్తి ఇంటి వద్ద హాజరు పరిచారని అర్థరాత్రి న్యాయమూర్తులు ఇళ్ల వద్ద హాజరు పెట్టాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. పౌర సమాజంలో ప్రజాస్వామ్యంఉందా అని అడిగారు. కోయా ప్రవీణ్ అనే సీనియర్ అధికారి మాటలు దారుణంగా ఉన్నాయన్నారు.

## టిడిపి వీరాభిమాని మోహన్‌రావు

### - రూ.లక్షచెల్లించి పార్టీలో శాశ్వత సభ్యత్వం



**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆరుపదుల వయస్సులోనూ తెలుగుదేశం పార్టీపట్ల వీడని అభిమానం...పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీరామారావుతో ఉన్న సాన్నిహిత్యం ఇప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నారు తిరుపతికి చెందిన మందలపు మోహన్‌రావు. ఎన్ని ఆటుపోట్లు, ఒడిదుడుకులు వచ్చినా,పదవులు లేకున్నా ఆయన పార్టీపట్ల అసహనం వ్యక్తం చేయలేదు. తిరుమలకు చెందిన ఈయన వ్యాపారరీత్యా భక్తుల సేవలో తరించి హోటల్ నడిపినా తదదనంతరం ఆయన తిరుపతికి దిగారు. తిరుపతిలో ఉంటున్న ఆయన ప్రతి ఏడాది పార్టీ చేపట్టే సభ్యత్వనమోదును తూచా తప్పకుండా తీసుకుంటారు. అయితే ఈ ఏడాది చంద్రబాబుపై వున్న విశ్వాసం, తెలుగుప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడాలనే ఆకాంక్షతో మందలపు మోహన్‌రావు లక్షరూపాయలు నగదు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. ఆయన మంగళవారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వం తీసుకున్నారు. సినీయర్‌నాయకుడు మందలపుమోహన్‌రావును పలువురు పార్టీ నేతలు అభినందించారు.

## సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు

### రాష్ట్రపతి, గవర్నర్‌లకు ఫిర్యాదుచేసిన వైఎస్సార్సీ

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలతో తమ సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి, గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో వాక్‌స్వేచ్ఛ లేకుండా పోయిందని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. కస్టడీలో కార్యకర్తలు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారని తెలిపింది. కల్పిత కేసులు పెడుతున్నారని, ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ జోక్యం చేసుకోవాలని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభ్యర్థించింది. "ఆంధ్రప్రదేశ్‌లో వాక్‌స్వేచ్ఛను అణచివేయడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. సోషల్ మీడియా కార్యకర్తలపై ఏపీ పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారు. దాఖలైన పన్నెండు హెబియస్ కార్పస్ పిటిషన్‌లతో అక్రమ నిర్బంధాలు, అర్ధరాత్రి అరెస్టులు, కుటుంబాలపై వేధింపులు. కస్టడీలో కార్యకర్తలు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారు. విమర్శకులు, పాత్రికేయులు, రాజకీయ సంబంధం లేని వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకోవడానికి కల్పిత కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై బీఎన్ఎస్ సెక్షన్ 111(2)ని ప్రయోగిస్తున్నారు. ఇది అన్యాయం.

ఇటువంటి చర్యలు రాజ్యాంగ స్వేచ్ఛ, సుప్రీంకోర్టు తీర్పులు, ప్రజాస్వామ్య పాలనపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయి. న్యాయాన్ని కాపాడానికి, భావప్రకటనా స్వేచ్ఛను రక్షించడానికి మీరు జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నాం" అని వైకాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది.

# రైలింజన్‌కే ఓటు.. అభివృద్ధికి చోటు!

### - రైల్వే సిబ్బంది ప్రధాన డిమాండ్ల సాధనకు అవిశ్రాంత పోరాటం - ప్రత్యర్థి యూనియన్ అసత్య ప్రచారాలను నమ్మవద్దు - ఎన్నికల సభలో ఎన్‌ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య




కార్మికులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాఘవయ్య

**గుంతకల్లు రైల్వే,నవంబరు 12,ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది ప్రధాన డిమాండ్ల సాధనకై అవిశ్రాంతంగా పోరాడుతున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి,దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య రైల్వే సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన, అదనపు ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్, గుంతకల్లు డివి జనల్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు, ప్రభాకర్‌లు ప్రసంగించారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి యూనియన్ అసత్య ఆరోపణలు, ప్రచారంపై ఆయన తనదైన విశిష్ట శైలిలో సుతిమెత్తగా మెత్తగా చురకలంటించారు. ఎంప్లాయిస్ సంఘ్ రైల్వే కార్మికులకు చేసిన ప్రయోజనాలను ఆయన వివరించారు. రైల్వేరన్నింగ్ సిబ్బందికి 70శాతం కిలోమీటరేజ్ అలవెన్స్‌ను ఆదాయపు పన్నును నుంచి మినహాయించడంతో పాటు రన్నింగ్,భద్రతా విభాగాలకు చెందిన సిబ్బందిపై వేధింపులు,కక్షసాధింపు చర్యలను నిరోధించడం,స్పాడ్ నిర్వచనాన్ని సమీక్షించాలని, ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానానికి సమానంగా,ఏకీకృత పెన్షన్ విధానాన్ని అమలుకై కృషి చేస్తామన్నారు. డాక్టర్. ఆక్రాయిడ్ ఫార్ములా మేరకు కనీస వేతనాన్ని నెలకు రూ.32,500ను చెల్లించడంతో పాటు,8వ వేతన సంఘాన్ని తక్షణ ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వంపై పోరాడి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ విధానంపై గల వేతన సీలింగ్‌ను తొలగించే డిమాండ్‌తో పాటు కోవిడ్ మహమ్మారి కారణంతో 2020జనవరి నుంచి 2021వరకు నిలిపివేసిన కరువు భత్యాన్ని/డిఆర్‌లను తక్షణం చెల్లించేందుకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని,12గంటల పనివిధానాన్ని రద్దు చేసి 8గంటల పనివిధానాన్ని సాధించేందుకు టెక్నీషియన్ గ్రేడ్-02పోస్టులను,గ్రేడ్-1 పోస్టు లతో విలీనం చేసేందుకు రైల్వేలోని అన్ని కేటగిరీలకు గ్రేడ్ పే రూ.4,600లకు బదులుగా రూ.4,800(లెవెల్-8)ను అమలు చేయడంతో పాటు రైల్వే సిబ్బందికి సంబంధించిన అనేక ప్రధాన సమస్యల సాధనకై అవిశ్రాంతంగా పోరాడుతున్నట్లు తెలిపారు. కావున రైల్వే సిబ్బంది ప్రతిఒక్కరు కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఎన్నికల గుర్తు అయిన రైలింజన్‌పై తమ అమూల్యమైన ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సభలో పూర్వపు డివిజనల్ అధ్యక్షుడు ఖాజాగరీబ్ అన్ నవాజ్,సిడబ్ల్యు సభ్యులు కుళ్లాయప్ప,డిప్యూటీ డివిజనల్ కార్యదర్శులు డిఎస్‌రెడ్డి,కె మల్లికార్జున,అధిక సంఖ్యలో సంఘ్ నాయకులు,కార్యకర్తలు,రైల్వే సిబ్బంది పాల్గొన్నారు. బ్రాంచిల వారిగా సమీక్ష : అనంతరం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని 25బ్రాంచిల అధ్యక్ష,కార్యదర్శులతో సమావేశమైనారు.



టిడిపి రాష్ట్ర కార్యదర్శి హేమ భారదరావు శాప్ చైర్మన్ రవినాయుడు సత్కరిస్తున్న దృశ్యం

## దేశంలోనే అత్యుత్తమంగా క్రీడా రంగాన్ని అభివృద్ధిపరుస్తాం

### శాప్ అధ్యక్షుడు రవినాయుడు

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమంగా క్రీడా రంగాన్ని అభివృద్ధిపరిచే విధానాన్ని తీసుకొచ్చామని, అంతే చిత్తశుద్ధితో ఆ విధానాన్ని అమలు చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమ భారదరావు శాప్ ఛైర్మన్ రవినాయుడిని మంగళవారం కలిశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆమోదించిన స్పోర్ట్స్ విధానం పట్ల భారదరావు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ క్రీడారంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం పలు అంశాలపై వారిరువురూ చర్చించారు.ప్రభుత్వం తీసుకుని వచ్చిన నూతన క్రీడా పాలసీకి మంచి స్పందన లభిస్తోంది,.ఉద్యోగాల్లో క్రీడా కోటాను 3శాతం పెంచామన్నారు.ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవినీతి,అక్రమాలు వెలుగులోకి తీసుకుని వస్తామన్నారు.

## టిడిపి అంటేనే నాయకులను తయారుచేసే కర్మాగారం

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**సచివాలయం,నవంబర్ 12,ప్రభాతవార్త :** బడ్జెట్ సమావేశాలపై సభ్యు లం దరికి అవగాహన సదస్సు లో పాల్గొన్నామని ఎమ్మె ల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలి పారు.అనంతరం అసెంబ్లీ మీడియా పాయిం ట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి,జనసేన,బిజేపి సభ్యు లందరూ పాల్గొ న్నారు.టిడిపి అంటేనే నాయ కులను తయారు చేసేకర్మాగారం. చంద్రబాబు తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.తెలుగు రాష్ట్రాల్లో చంద్రబా బు అంత సీనియర్ నాయకుడ ఎవరూ ఉండ రు.ఈనేపథ్యంలో మొదటిసారి ఎమ్మెల్యే ఐనప్పుడు,మంత్రి ఐనప్పుడు,ముఖ్య మంత్రి ఐనప్పుడు సభ ఏలా నడిచేదో,ఇప్పుడేలా జరుగుతుందో మాకందరికీ వివరించారు. సభ అంటే గతంలో హుందాగా జరిగేదని చెప్పారు. గత ప్రభుత్వంలోసభా సాంప్రదాయాలను తుంగలో తొక్కారు. 2019- 24మధ్య జరిగింది గౌరవ సభ కాదు కౌరవ సభ. చంద్రబాబు నాయకత్వంలో సభను హుందాగా నడిచేలా తీర్దిదిద్దుతారు.మాకు కూడా జిల్లా,నియోజకవర్గం,రాష్ట్రస్థాయి సమస్యలు చర్చించాలని సీఎం సూచించారు.ప్రజా సమ స్యలపై మాట్లాడాల్సి వస్తుందనే వైసిపి నాయకులు సభకు దుమ్మా కొట్టారు. నేడు సభ్యులందరికి బడ్జెట్ సమావేశాలపై అవ గాహన కలిగించారు.జరిగిన ఎన్నికల్లో గెలిచి నేటు 84 మంది కొత్త ఎమ్మెల్యేలు సభకు వచ్చారు.వారందరికీ ఈ అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది.గతంలో సభ ఎలా ఉండేది,ఇప్పుడు ఎలా ఉంటుంది అనేది మాకు వివరించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వానికి మొదటి బడ్జెట్.అందుకే సభను హుందాగా నిర్వహిస్తున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, నసీర్ అహ్మద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No.18/EE/TO/2024-25, NIT No.63 & 64, తేది: 06.11.2024
అనంతపురము జిల్లాలో 2 పనుల కొరకు అంచనా మొత్తం: రూ.4.00 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్స్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేది: 19.11.2024 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా http://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 08554-274204.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, అనంతపురము
DIPR.No.14516/CL/Advt/1/1/2022-23, తేది: 12.11.2024

వార్త


మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

-జేన్ పోర్టర్

# బలిపీఠంపై విద్యార్థిలోకం?


మేధస్సును పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లాల్సిన దీపాల్లాంటివారు భవిష్యత్తులో దేశాభివృద్ధి భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నాయి. కని పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు ఉన్నాయి. తెలంగాణలో నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటిలో సోమవారం ఒకవిద్యాదీపం బలవన్మరణానికి పాల్పడింది. బాసర ఆర్జీయుకెటి ట్రిపుల్ ఐటిలో పియూసి రెండోసంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ తోటి విద్యార్థులు అల్పాహారానికి మెస్‌కు వెళ్లిన సమయంలో గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొనఊపిరితో ఉన్న ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం లేకుండాపోయింది. కారణాలు స్పష్టంగా తెలియకపోయినా స్వాతిప్రియ గదిలో ఉంటున్న స్నేహితురాలికి మరో విద్యార్థికి గొడవ జరిగిందని దాంట్లో స్వాతిప్రియ కల్పించుకోవడంతో ఆ విద్యార్థి బెదిరించడం ప్రారంభించాడని స్వాతిప్రియ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంలో అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ విద్యార్థిని సస్పెండ్ చేశారని, అయినా ఆ తర్వాత కూడా ఆ విద్యార్థి తమకు కుమార్తెను బెదిరించడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నదని వారు ఆరోపించారు. సోమవారం ఉదయం జరిగిన ఈ సంఘటనపై విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. బాసర ట్రిపుల్ ఐటిలో ఇలా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం ఇది మొదటిది కాదు. గ్రామీణ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే పవిత్ర ఆశయంతో ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయంలో ఎందుకోఏమోకానీ ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది.గత రెండేళ్లలోనే తొమ్మిది మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. యూనివర్సిటీలో పరిపాలనకు సంబంధించిన లోపాలు, మౌలిక వసతుల కొరత లాంటివన్నీ విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నిరువధిక సమ్మెలకు కూడా విద్యార్థులు గతంలో ఉద్యమించారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. అయినా అక్కడ పరిస్థితులు మాత్రం మెరుగుపడలేదు. దీంతో అనేక సమస్యల మధ్య విద్యార్థులు చదువు కొనసాగించలేక ఒత్తిడిలకు గురై బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా జరుగుతున్న మొత్తం ఆత్మహత్యల్లో విద్యార్థులదే అగ్రస్థానంలో ఉన్నాయి. అందులోనూ రాజస్థాన్‌లోని కోటా ప్రథమస్థానంలో ఉందని చెప్పొచ్చు.దేశవ్యాప్తంగాదాదాపు రెండు లక్షల మందికిపైగా వివిధ కోర్సుల్లో ప్రవేశంకోసం ర్యాంకులు సాధించేందుకు కోటాలో కోచింగ్ తీసుకుంటారు. ఇలా కోచింగ్ కోసం వచ్చిన వారిలో కొందరుఒత్తిడికి గురికావడంతో భయపడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ యేడాది ఇప్పటివరకు దాదాపు పంతొమ్మిది మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రప్రభుత్వం ఈ ఆత్మహత్యలను నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచారు.మరొకపక్క ఫ్యాన్‌లకు ఉరివేసుకుంటున్నారనే కారణంతో హాస్టల్ గది అన్నింటిలో ఫ్యాన్‌లు తీసివేశారు.మరొకపక్క పై అంతస్తులనుండి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడకుండా భవనాలకు ఇనుప గొలుసులతో కంచెలు వేయించారు. ఇలాంటి చర్యలేమీ వీటిని ఆపలేకపోతున్నాయి. ములాల్లోకి వెళ్లకుండా పైపైచర్యలు తీసుకున్నంత మాత్రాన ఇవి తగ్గవనేది జరుగుతున్న ఆత్మహత్యలు చెప్పకనే చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో పదమూడువేల నలభైనాలుగు మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా, 2023లో అవి మరింత పెరిగాయి. విద్యార్థుల ఆత్మహత్యల్లోమహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. బాలురుకంటే బాలికలే ఎక్కువగా ఈ బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి.స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధాన రూపకల్పనదిశగా మేధావులు ఆలోచించాలి.విద్యార్థిలోకాన్ని ఈ బలవంతపు చావులనుంచిబయటపడేసేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది. ఇందులో ఎలాంటినిర్లక్ష్యం చేసినాదేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన ఉజ్వలభవిష్యత్ ఉన్నవిద్యార్థులెందరినో దేశం కోల్పోతుంది. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేతమనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు. అన్నింటికంటే మించి ఈ కార్పొరేట్ మాయాజాలానికి అడ్డుకట్ట వేయాలి.

మానవ జాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.



లియో టాల్‌స్టాయ్

వయసులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



ఎడ్వర్డ్ స్పెన్సర్

# సమన్వయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం!

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కొరకు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిశారు.దానికి ప్రతిఫలం గా బడ్జెట్‌లో మాత్రం గణాంకాలపరంగా ఘనంగా కేటాయింపులు జరిగాయి. కానీ వాటిలో ఇప్పటివరకు ఒక్కటీ కార్యరూపం దాల్చకపోవడంతోపాటూ కనీసంవాటిపై స్పష్టత కూడా రావడంలేదు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు అఖిలపక్ష పార్టీలతో తరచుగా సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి సంబంధించిన జఠిలమైన విషయాలలో వారి సలహాలు తీసుకునేవి. ఇటీవలికాలంలో ఆ సంస్కృతి కను మరగైంది.అదేసంస్కృతిని ఆదర్శంగా తీసుకుని ఎటువంటి బేషజాలాలకు పోకుండా ప్రజలు తనపైపెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ముఖ్యమంత్రితోపాటు సంబంధిత సహచరమంత్రులను సమన్వయం చేసుకుని ఢిల్లీకివెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి రాష్ట్రానికి రావలసిన అంశాలన్నిటినీ సాధించాల్సిన బాధ్యత పవన్‌కళ్యాణ్ పై కూడా అత్యధికంగా ఉందనేది నిర్వివాదాంశం.**

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను రెండు తెలుగు రాష్ట్రాలలోని లక్షలాది యువత దైవంగా ఆరాధిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు.రాజకీయ దురంధరునిగా పేరు గడించిన నారా చంద్రబాబు నాయుడును గత ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి తన హయాంలో అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసి చివరకు జైలుపాలు కూడా చేశారు. కానీ గత ప్రభుత్వంపై ఎంత దూకుడుగా వ్యవహరించినా పవన్ కళ్యాణ్‌ను మాత్రం జగన్ మోహన్ రెడ్డి భౌతికంగా ఇబ్బంది పెట్టేందుకు సాహసించలేదు. యువతలో పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఆదరణే దానికి ప్రధాన కారణం. అంతటి శక్తివంతుడైన పవన్ కళ్యాణ్ దశాబ్ద కాలంపాటూ రాజకీయంగా, మానసికంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అనేక అవమానాలు, తిరస్కారాలు రుచి చూశారు. అయినా ఏ మాత్రం ఆత్మస్థైర్యం కోల్పోకుండా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి జగన్ మోహన్ రెడ్డి పార్టీపైన, ప్రభుత్వంపైన చాలా దూకుడుగా వ్యవహరించారు. కోట్లాది రూపాయాల కష్టార్జితాన్ని రైతులకు,ఆపదలలో ఉన్నవారికి పంచారు. పలుమార్లు పవన్ కళ్యాణ్ చేసిన పరుష పదజాలంపై, అనుసరిస్తున్న వైఖరిపై విమర్శలు వెల్లువెత్తాయి. కానీ ఆ విమర్శలకు భయపడిన దాఖలాలు మాత్రం ఎక్కడా కనిపించలేదు. పవన్ తాను చెప్పదలచుకునింది ముక్కుసూటిగా చెప్పడం,తాను అనుకున్నట్లు నడచుకోవడం జరిగింది. రాజకీయంగా పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్న వ్యూహం రాజకీయ విశ్లేషకులకు పలురకాల అనుమానాలు రేకెత్తించింది. తద్వారా పవన్ నాయకత్వ పటిమపై, పార్టీ మనుగడపై సందిగ్ధత నెలకొనేటట్లు చేసింది. అదేసమయంలో అందరి అంచనాలు తలక్రిందులు చేస్తూ 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక విజయాన్ని పొందడం గమనార్హం. ఆ ఎన్నికల్లో జనసేన పార్టీ నూటికి నూరు శాతం విజయాలు సాధించడం విశేషం.కూటమి కూడా 164స్థానాలతో అఖండ విజయాన్ని సాధించి రాష్ట్రంలో అధికారాన్నిచేపట్టింది.దీంతో జనసేనాని పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవితో పాటూ రాష్ట్ర పంచాయితీ రాజ్, పర్యావరణ, అటవీశాఖ మాత్యులుగా బాధ్యతలు చేపట్టారు. గతంలో నిర్వీర్యం అయిపోయిన తన ఆధీనంలోని శాఖలను పటిష్టపరచడంలో, బాధ్యతలు నెరవేర్చడంలో కొద్దికాలానికే పవన్ కళ్యాణ్ మంచి పేరు సంపాదించారని కచ్చితంగా చెప్పవచ్చు. అదే సమయంలో ఇటీవల కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షాను కలవడం పవన్ కళ్యాణ్‌కు ఇబ్బందికారంగామారింది. కేవలం మర్యాదపూర్వకంగానే అమిత్ షాను కలిసినట్లు జనసేనాని తెలియచేయడం జరిగింది. ఇదే ప్రజలలో పవన్ పై తీవ్ర అసంతృప్తి కలుగజేస్తూ ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ తరువాత అమిత్ షా దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేతగా మనుగడ సాగిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ట్రబుల్ షూటర్‌గా, యన్.డి.ఏకి కర్త, కర్మ, క్రియగా అమిత్‌షా వ్యవహరిస్తున్నారు. అటువంటి వ్యూహ కర్తను మర్యాదపూర్వకంగా కలిశానంటే ప్రజలు నమ్ముతారా? వాస్తవంగా పవన్ కళ్యాణ్‌కు ప్రధాని నరేంద్ర మోడీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కనుక మోడీని కలిసి ఉంటే పవన్ ఏమి చెప్పినా ప్రజలు నమ్మేపరిస్థితి ఉండేది. పార్టీ,యన్.డి.ఏ వ్యవహారాలు ఒంటిచేత్తో నడిపే అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిశానని జనసేనాని చెప్పడాన్ని ప్రజలు ఏమాత్రం నమ్మడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ



అంతర్గత విషయాలు మాట్లాడేందుకే అమిత్ షాను పవన్ కలిసినట్లు ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు.ఈ పరిణామం ఏమాత్రం ఆక్షేపణీయం కాదు. కానీ రాష్ట్ర,ప్రజా ప్రయోజనాల కొరకు ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీతో చర్చించి కేంద్రప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న విభజన చట్టంలోని హామీలకు, విశాఖ ఉక్కుకర్మాగారానికి మోక్షం ప్రసాదిస్తారని పవన్ కళ్యాణ్ పై ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకొని ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి పవన్ కళ్యాణ్ అత్యంత ఆత్మీయుడు కావడమే ప్రజల ఆశలకు కారణం.ప్రజాప్రయోజనాలు విస్మరించి స్వీయప్రయోజనాల కొరకు అమిత్‌షాను కలవడంతో ప్రజలు పవన్ కళ్యాణ్ పై పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయనే చెప్పాలి. విశాఖ ఉక్కునుప్రైవేటుపరం కానివ్వకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజీ విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన అంశాలన్నింటినీ సాధించుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైఎంత ఉందో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, యన్.డి.ఏలోభాగస్వామి, ప్రధాని నరేంద్రమోడీకి సన్నిహితులైన జనసేనాని పవన్ కళ్యాణ్‌పై అంతే ఉందనేది నిర్వివాద అంశం. ఆది నుంచి కేంద్రాన్ని ప్రశ్నించడంలో పవన్ ఆచితూచి వ్యవహరిస్తున్నారు.గతంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించినప్పుడు మాత్రం పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ చాలా సున్నితంగా కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ విమర్శించారు. తరువాత కొద్దికాలానికే యన్.డి.ఏ కూటమిలో భాగస్వామిగా చేరి దక్షిణాదిన కూటమికి, ప్రధానికి ముఖ్యమైన నేతగా జనసేనాని మారారు. కేంద్రప్రభుత్వంలో,నరేంద్ర మోడీ వద్ద బలమైన పలుకుబడి కలిగిన జనసేనాని రాష్ట్ర ప్రజా ప్రయోజనాల గురించి, రాష్ట్రానికి సంబంధించిన విభజన చట్టంలోని హామీల గురించి ప్రధానిని ఎందుకు ఆడగడంలేదో ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రశ్నించే దానికే రాజకీయాలలోకి వచ్చానంటూ పవన్ కళ్యాణ్ ప్రతినిత్యం చెపుతూ ఉంటారు. అందరి రాజకీయ నాయకులను చూసినట్లు కాకుండా పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకత కలిగిన నేతగా ప్రజలు గుర్తిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల పోలీసు అధికారులు, సహచర హోం శాఖామాత్యుల విధినిర్వహణలోని అలసత్వంపైపవన్ కళ్యాణ్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వంలో నెంబర్ 2 స్థానంలో ఉండి ప్రభుత్వంలో భాగస్వాములైన సహచర మంత్రిని, పోలీసు అధికారులను ప్రశ్నించినప్పుడు 5కోట్ల ఆంధ్రుల ప్రయోజనాల కొరకు కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించాలి కదా ? సుదీర్ఘ రాజకీయ, పాలనా అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కొరకుప్రధానిని కలవడం సబబు కాదు అనుకునేదానికి కూడా వీలులేదు.ఇటీవలిసాధారణ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. వారివురి మధ్య సఖ్యత కుదిర్చి చంద్రబాబును యన్.డి.ఏలో భాగస్వామిగా చేసి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రావడంలో ప్రముఖ పాత్ర పవన్ కళ్యాణ్ దే అనే విషయం జగమెరిగిన సత్యం.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సాధించిన 21పార్లమెంటు స్థానాలు ప్రస్తుత మోడీ ప్రభుత్వమనుగడకు చాలాకీలకం అనేదికూడా అక్షర సత్యం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చంద్రబాబు నాయుడు ఏమాత్రం పంతాలు,పట్టింపులకు పోకుండా అవసరమైతే ఒక మెట్టుదిగైనా వచ్చేఅవకాశం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కొరకు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిశారు.దానికి ప్రతిఫలంగా బడ్జెట్‌లో మాత్రం గణాంకాలపరంగా ఘనంగా కేటాయింపులు జరిగాయి. కానీ వాటిలో ఇప్పటివరకు ఒక్కటీ కార్యరూపం దాల్చకపోవడంతోపాటూ కనీసంవాటిపై స్పష్టత కూడా రావడంలేదు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు అఖిలపక్ష పార్టీలతో తరచుగా సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి సంబంధించిన జఠిలమైన విషయాలలో వారి సలహాలు తీసుకునేవి. ఇటీవలికాలంలో ఆ సంస్కృతి కను మరగైంది.అదేసంస్కృతిని ఆదర్శంగా తీసుకుని ఎటువంటి బేషజాలాలకు పోకుండా ప్రజలు తనపై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ముఖ్యమంత్రితోపాటు సంబంధిత సహచర మంత్రులను సమన్వయం చేసుకుని ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి రావలసిన అంశాలన్నిటినీ సాధించాల్సిన బాధ్యత పవన్‌కళ్యాణ్ పై కూడా అత్యధికంగా ఉందనేది నిర్వివాదాంశం. ●

# ఢిల్లీ కాలుష్యానికి అంటుకున్న రాజకీయ బురద

డా : బుర్ర మధుసూదన్ రెడ్డి

కాలుష్యం ఓ ప్రమాదకర భూతం. మానవ సమగ్రాభివృద్ధితోపాటు కాలుష్యం కూడా ప్రమాదకరంగా విస్తరిస్తున్నది. కాలుష్యానికి కారణంగా ఆధునిక మానవుడు నిలుస్తున్నాడు. మానవ తప్పిదమే కాలుష్యం పెరగడం రేపటి తరానికి శాపంగా మారుతున్నది. పల్లెల నుంచి పట్టణాలవరకు కాలుష్య కోరలు బుసకొడుతున్నాయి. కాలుష్యం అంతటా ఉన్నప్పటికీ మహానగరాల కాలుష్య పరిస్థితులు ప్రాణాంతక స్థాయికి చేరడం ఓ హెచ్చరికగా తీసుకోవాలి. ఢిల్లీ, ముంబాయి లాంటి మహానగరాల్లో కాలుష్య పరిమితులు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని,తగు జాగ్రత్తలను పాటించని యెడల నగరవాసులు నరకం చూడనున్నారని భావించాలి. మానవాళితో పాటు సకల జీవకోటిని ప్రభావితం చేయగల కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాలు పథకరచన చేస్తుంటాయి. ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కాలుష్యం పెరగాలని భావించవు, ప్రోత్సహించవు. అయినా నేడు దేశ రాజధానిలో కాలుష్యం పట్ల రాజకీయ నాయకుల ఆరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయబురద చల్లుకోవడం ఢిల్లీ సిఎమ్ ప్రారంభించింది. రాజధాని ఢిల్లీ మహానగరంలో కాలుష్యం విపరీతంగా పెరగడానికి బిజెపి పాలిత రాష్ట్రాలే కారణమని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తెలుపడం కొంత విస్మయాన్ని కలుగజేస్తున్నది. బిజెపిపాలిత హర్యానా, యూపీ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ వ్యర్థాలను విచక్షణారహితంగా, పెద్ద ఎత్తున కాల్చడంతో రాజధానిలో కాలుష్యం పలు రెట్లు పెరిగిందని ఆమె అన్నారు. అదే విధంగా ఆప్ పార్టీ పాలిత పంజాబ్‌లో వ్యర్థాల కాల్చివేత గణనీయంగా తగ్గిందని కూడా పేర్కొనడం విశేషం. ఢిల్లీ



కాలుష్యం విషయంలో అతిషి చేసిన ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని బిజెపి నాయకులు ఖండించడం కూడా జరిగిపోయింది. ఈ విధంగా రెండు పార్టీలు ఒకరి మీద మరొకరు కాలుష్య ఆరోపణల బురద చల్లుకోవడం సమంజసంగా లేదని, కాలుష్యాన్ని తగించడానికి పార్టీలకు అతీతంగా నడుం బిగించాల్సింది పోయి ఇలా ఆరోపణలు చేసుకోవడం శుభ పరిణామం కాదని పౌర సమాజం విస్తుపోతున్నది. నేడు ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీలో కాలుష్యం అనుమతులకు మించి మూడు రెట్లు పెరిగిందనే ప్రమాదకర విషయాలను బయట పెట్టడంతో నగరవాసులు భయంతో కంపించిపోతున్నారు. పిఎం 2.5 కాలుష్య స్థాయి 0నుంచి 60ఘనపు మీటరుకుమైక్రోగ్రామ్స్ ఉండాలని, కాని నగరంలోని నోయిడా,గుర్గావ్ లాంటి కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా 125వరకు నమోదు అవుతున్న దని గమనించారు. ఢిల్లీలో గాలి కాలుష్యం పెరిగినప్పటికీ, వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడం మాత్రం కొంత తగ్గినట్లు తెలుస్తున్నది. పంజాబ్‌లో వ్యర్థాల కాల్చివేత గణనీయంగా తగ్గినట్లు, యూపీలో మాత్రం గత ఏడాదితో పోల్చితే నేడు కొద్దిగా పెరిగిందని తెలుస్తున్నది. వ్యర్థాలకాల్చివేత కట్టడికి ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు చర్యలతో (ఫైన్ విధించడం, తప్పు చేసిన వారిపై కేసులు పెట్టడంలాంటివి) మూడు రాష్ట్రాల్లో పిఎం 2.5తగ్గడం గమనించారు. 2024లో పంజాబ్, హర్యానాలతో పోల్చితే యూపీలో 1,581 వ్యర్థాల కాల్చివేతలు జరిగాయని తెలుస్తున్నది.రానున్న చలికాలంలో కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉన్నందున నేటి నుంచే కట్టడి చర్యలు తీసుకోవడం ప్రారంభించాలి. వ్యవసాయ వ్యర్థాలకాల్చివేతతో 10శాతం కాలుష్యం మాత్రమే జరుగుతున్నందున నగరంలో ఇతర కాలుష్య కారణాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా తగుజాగ్రత్తలు/ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు, పౌర సమాజం గుర్తుంచుకోవాలి. ●

# ప్రజావాక్కు



## ఉదాసీనత తగదు!

నెల్లూరుఆర్‌డిఒ, తహసీల్దార్ కార్యాలయాల్లోమాజీ మంత్రి భార్య భూ కుంభకోణానికి సంబంధించిన రికార్డులు మాయమైనట్లు తాజా వార్త! ఈ మాజీ మంత్రి గారికి సంబంధించిన కేసు ఫైల్ కోర్టు గది నుంచే మాయమైన వ్యవహారం ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు తేలలేదు! ఇలా అయితే ఇంకా ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఉంటుందా? బాధ్యులపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా ఉంటేఅది పాలకులబాధ్యతారాహిత్యం,వైఫల్యంగా భావించాలి? తప్పు చేసిన వారిని వదలం అంటూ ఘనమైన ప్రకటనలుఇస్తున్న పాలకులు ఆచరణలో చూపడం లేదు. మరోవైపు తప్పులు చేసిన వారు అధికారులను బెదిరిస్తున్నారు!వీరి వైఫల్యాలే నేరగాళ్లకు ఊపిరి పోస్తున్నాయి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఇంటింటి సర్వే

ఈ నెల నవంబరు 8 వ తారీఖు నుండి గడప గడపకు వెళ్లి అనేక ప్రశ్నలకు ఇంటి వారి నుంచి సమాధానాలు సేకరిస్తారని తెలంగాణా ప్రభుత్వంప్రకటించింది. ముందుగా ఇళ్ల ముందర గోడలమీద స్టీకర్లను అతికిస్తారని అన్నారు.ఇంతవరకు చాలా ఇళ్లకుఎవరూవచ్చి స్టికర్లను అతికించలేదు గత సంవత్సరం డిసెంబరులో ప్రజా పాలన అప్లికేషన్లను నింపి కలక్షన్ సెంటర్లలో ఇవ్వడం జరిగింది.వాటిమీద చర్యలు ఇంతవరకు తీసుకోలేదు. కూలిపని చేసుకునేవారు, ఉద్యోగులు,వ్యాపారులు ఇంటి పట్టునఉండరు. అందుచేత మరల గతంలో మాదిరిగా సెంటర్లకు వచ్చిఫలానా తేదీలోపల ఫలానా ఫారంలో తమ వివరా లను అందచేయాలని నియమం పెట్టాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆధ్యాత్మిక చింతన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యార్థులు నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు నియమితులవడం హర్షణీయం. పెద్దలు, గురువులపై గౌరవంగా ఉండేలా పిల్లలను సత్ప్రవర్తనతో ఉండేలా తమమాటలతో,అనుభవంతో గురువుగారు తీర్చిదిద్దగలరని ఆశిద్దాం. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవాటు చేసుకోవాలి. చాగంటి గారు నేర్పే నైతిక విలువలు అందరూ పాటించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## చిన్నారులే జాతి సంపద

చిన్నారులే ఏ జాతికైనా జాతిసంపద. అటువంటి చిన్నారుల కోసం ఆస్ట్రేలియా గట్టి నిర్ణయమే తీసుకుంది. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధించాలని సంకల్పించింది. విద్యార్థులు రోజూ గంటలకొద్ది కాలాన్ని సోషల్ మీడియా వేదికలపై గడుపుతున్నారు. ఈ ప్రభావం విద్యార్థుల చదువులపైనే కాక ఆరోగ్యంపై కూడా పడుతుంది. ఇది తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుంది.విద్యార్థులు సోషల్ మీడియా వైపు ఆకర్షితులుకావడం ద్వారా వారికి మంచికంటే చెడు ఎక్కువ కలుగుతుంది. ఆస్ట్రేలియా ప్రధాని నిర్ణయం పిల్లలకు, తల్లిదండ్రులకు మేలు చేస్తుందనడంలో సందేహం లేదు. అన్ని దేశాలు కూడా ఈ దిశగా ఆలోచిస్తే బాలల భవిష్యత్తు బాగుంటుంది. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చూడాల్సిన బాధ్యత ఆయా సంస్థలదే.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## పత్తి కొనుగోలులో సి.సి. ఐ కొర్రీలు

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోలులో సి.సి.ఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొర్రీలు పెట్టడం ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్స్‌కు రైతులు తీసుకు వచ్చిన పత్తిని నేరుగా కొను గోలు చేయాలి. మార్కెట్ అధికారులు, సి.సి.ఐ వారు కుమ్మక్కు అయి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర దక్కాలంటే సి.సి. ఐ తక్షణమే పత్తిని కొనుగోలు చేయాలి

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## మీ నిర్వాకం మాటేమిటి?

సీప్లేన్ సర్వీసులతో సంపద పెరగదు అంటూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్.జగన్ వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వంలో విశాఖపట్నంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి అంటూ సాక్షి ఛానల్‌లో ఊదర గొట్టారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. అది రెండో రోజుకు కూలి పోయిన విషయం జగన్ మరిచిపోయినట్టున్నారు?చిత్రావతి నదిలో బోటింగ్ జెట్టీ నిర్మించి ఆహా ఇదే అభివృద్ధి అంటూ హోరెత్తించారు! రాష్ట్రానికి కియా పరిశ్రమ వచ్చిన సందర్భంలోనూ ఇలాంటి పసలేని వ్యాఖ్యలు చేశారు! జగన్ వ్యాఖ్యలు గురివింద సామెతను తలపిస్తున్నాయి! వ్యాఖ్యలు చేయడం మానాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# న్యాయ రక్షణలో తాత్సారమేల?

భాస్కర్ యలకంటి

న్యాయం ఆలస్యమౌతోందంటే న్యాయాన్ని తిరస్కరించడమేనని న్యాయకోవిదుల పరిభాష. దీన్నాసరాగా చూస్తే అత్యున్నత న్యాయస్థానాలు నిర్దేశించిన 'కోర్టు ఆఫ్ రికార్డు'ను అనుసరించి న్యాయాన్ని అందించడంలో జరిగే తాత్సారాన్ని న్యాయాన్ని నిరాకరించడంగానే భావించాలి. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్1 నియామక ప్రక్రి యలో భాగంగా విడుదల చేసిన జీవో 29 విషయంలో జరిగిన రచ్చ అంతా ఇంత కాదు. నిరుద్యోగ యువత నిర సనలతో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్న కింది కోర్టులు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను సైతం పెడచెవిన పెడుతు న్నాయని అది "కోర్ట్ ఆఫ్ రికార్డ్'ను ముమ్మాటికి ఉల్లంఘిం చడమే అవుతుందని పలువురు రాజ్యాంగ నిపుణులు, న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన పలు తీర్పులలో కిందికోర్టుల ద్వారా అమలుకు నోచుకోకపోవడం గమనార్హం. వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను 'కోర్ట్ ఆఫ్ రికార్డ్'గా పరిగణిస్తారు. దానికి వ్యతిరేకంగా కింది కోర్టులు తీర్పులు ఇవ్వరాదు. అయితే ఆచరణలో మాత్రం అది విరుద్ధంగా కనబడుతున్నది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు అమలుకు నోచుకోవడంలేదు. దీనికి అనేక దృష్టాంతాలు వెలుగులోకి వచ్చాయి.సామాజిక రిజర్వేషన్లకు చెందిన అభ్యర్థులు ఓపెన్ కోటాలో అవకాశం పొందిననూ వారిని రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరా దని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, సామాజిక రిజర్వే షన్లను అన్ని స్టేజీలలో అమలు చేయాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ఈ రెండు తీర్పులను విభేదిస్తూ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీవో 29 అందుకు విరుద్ధంగా ఉన్ననూ, దానిపై తలెత్తిన వివాదానికి హైకోర్టు పరిష్కారం చూపకపోగా తాత్సారం చేస్తోందని సామాజికవేత్తలు, రాజ్యాంగ పండితులు గర్హిస్తున్నారు. ఇదిలా ఉండగా రాజేష్ కుమార్ దారియా కేసులో వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ల విషయంలో విస్పష్టమైన తీర్పు వెలువడింది.బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మాత్రమే సామాజిక రిజర్వేషన్లు వర్తిస్తా యని, వాటిని వర్టికల్‌గా అమలు చేయాలని మిగిలిన రిజర్వేషన్లు అన్నీ ప్రత్యేక రిజర్వేషన్లుగా పరిగణిస్తూ వాటిని హారిజంటల్‌గా అమలు చేయాలని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హారిజంటల్



రిజర్వేషన్‌ను అమలు చేయకపోవడాన్ని సవాలు చేయగా సుమారు సంవత్సరకాలం పాటు వాద ప్రతివాదనలు జరిగాక మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్లను వర్తింపజేశారు. కానీ వికలాంగుల కోటాకు, స్పోర్ట్స్ కోటాలకు కూడా వర్తింప చేయకపోగా వర్టికల్ విధానాన్నే అనుసరిస్తున్నారు. ఈవిషయాన్ని కూడా సవాలు చేస్తూ మరో పిటిషన్ దాఖలు అయ్యింది. ఇప్పటికీ సుమారు 8నెలలు గడుస్తున్నా ఇంత వరకు తీర్పు వెలువడలేదు. అంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు దిక్కే లేకుండా పోయిందని న్యాయ నిపుణులు వాపోతున్నారు. ఇక 'మండల్' తీర్పుగా పరిగణించే ఇందిరా సహాని కేసులో సామాజిక రిజర్వేషన్లు 50 దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన తమిళనాడు రిజర్వేషన్లకు తప్ప మిగతా వాటికి ఇది వర్తిస్తుంది. రాజ్యాంగ సవరణ చేసిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా మాత్రమే రిజర్వేషన్ల పెంపు చేయాలి. కానీ దానికి విరుద్ధంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఒక జీవో ద్వారా ఎస్టీ రిజర్వేషన్లను ఆరు నుండి పదికి పెంచింది. దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో వేసిన పిటిషన్ సింగిల్ బెంచ్ నుండి డివిజనల్ బెంచ్‌కి, డివిజనల్ బెంచ్ నుండి సింగిల్ బెంచ్‌కి బదలీ అవుతూ ఊగిసలాడుతోందే తప్ప పరిష్కారానికి నోచుకోవట్లేదు. మరో పక్క ఉద్యోగ భర్తీ ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాలు అమలు పరుస్తున్న రోస్టర్ విధానాలకు మార్గదర్శక సూత్రాలను సుప్రీం కోర్టు 1996 ఆర్కే సబర్వాల్ కేసులో వెలువరించింది. ఒక కేడర్‌కు చెందిన ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరీ 100 స్థాయి పొందితే ఆ తరువాత ఏర్పడ్డ ఖాళీలలో ఓపెన్/రిజర్వేషన్ కేటగిరిలను గుర్తించి సంబంధిత అభ్యర్థుల ద్వారా భర్తీ చేయాలి. ఉదాహరణకు ఒక కేడర్ స్ట్రెంత్ మొత్తం 200 పోస్టులు ఉన్నాయంటే ఎస్సీలకు 30(15 ), ఎస్టీలకు 12 (6), బీసీలలో అన్ని గ్రూపులకు కలిపి 58(29 ) వచ్చే వరకు రోస్టర్ విధానం అమలులో ఉంటుంది. ఆ తర్వాత కేడర్‌లో ఏర్పడ్డ ఖాళీలో ఏ స్థానాల్లో ఖాళీ ఏర్పడితే సంబంధిత ఓపెన్/ రిజర్వేషన్ అభ్యర్థులతో అంటే 'పోస్ట్ బేస్డ్ రిజర్వేషన్' విధానంలో భర్తీ చేయాలని స్పష్టంగా ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా ఏర్పడ్డ ఖాళీలను బట్టి రిజర్వేషన్ విధానం అంటే 100 పాయింట్స్ సైకిల్ రోస్టర్ ద్వారా "వేకెన్సీ బెస్ట్ రిజర్వేషన్"ను అమలు పరుస్తున్నారు. ఈ విధానాన్ని సరి చేయవలసి ఉంది. ఈ నేపథ్యంలో "కోర్ట్ ఆఫ్ రికార్డ్'ను గౌరవిస్తూ కింది కోర్టులు సకాలంలో తీర్పులు వెలువరిచి ఏకీకృత న్యాయ వ్యవస్థను కాపాడాలని రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరి కోర్టులు ఎలా స్పందిస్తాయో చూడాలి. ●

10ATP27_10ATP27.qxd 12-11-2024 PM 11:14 Page 1



# అనధికార లే అవుట్‌పై చర్యలు చేపట్టిన గ్రామ పంచాయితీ అధికారులు

**- ఈ లే అవుట్‌లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు**
**- ఈ లే అవుట్‌కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు**
**- ప్రజలు ఈ అనధికార లేవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేయవద్దు..**

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త


బోర్డును ఏర్పాటు చేస్తున్న అధికారులు

మండలంలోని న్యామద్దెల పంచాయితీ పరిధిలోని, హరియాన్‌చెరువు గ్రామంలో అనధికార లే అవుట్ అన్న శీర్షిక ఈ నెల 7వ తేదిన, వార్త దినపత్రికలో వెలువడిన విషయం పాఠకులకు విధితమే. ఈ కథనానికి ఎంపిడిఓ శివ శంకరప్ప, ఇఓఆర్డి అశోక్ కుమార్ నాయక్‌లు స్పందించి సోమవారం న్యామద్దెల గ్రామ పంచాయితీ కార్యదర్శిలు సుధాకర్‌రెడ్డి, రమణ వీరిరువురికి ఆదేశిస్తూ అనధికార లే అవుట్‌లో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దెల గ్రామ పంచాయితీ పరిధిలోని హరియన్ చెరువు గ్రామములో అనధికారికంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, న్యామద్దెల గ్రామ పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ అనధికార లే అవుట్‌లో ప్రజలు క్రయ, విక్రయాలు జరపకూడదని, తెలుపుతూ పంచాయితీ అధికారులచే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ లే అవుట్‌కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని, కావున ప్రజలు ఎవ్వరు కూడా కొనుగోలు చేయవద్దని ఆ బోర్డులో హెచ్చరించారు. ఈ అధికార లే అవుట్‌లో ఎవరైనా ప్లాట్లను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీ అటువంటి ప్లాట్లను గ్రామ పంచాయితీ రికార్డులలో నమోదు చేసుకోవడం కుదురదన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం అలాగే అహుడా వారి అనుమతులు తీసుకుంటేనే గ్రామ పంచాయితీలోని రికార్డులో నమోదు చేసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. దీంతో మేములే అవుట్ వేస్తే మమ్ములను ఎవ్వరు ప్రశ్నిస్తారు.. మాకు అడ్డు తగిలేది ఎవరు..? మ ఆకు వివిధ శాఖల ప్రభుత్వ అధికారుల అనుమతులు మాకు అనవరం అని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా మాపై చర్యలు ఎవరు తీసుకుంటారు అన్న ధైర్యంతో ప్లాట్ల కొనుగోలు దారుల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని, దనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా మ ఉగ్గురు వ్యక్తులు కలిసి అనధికార లే అవుట్‌ను వేసి ప్లాట్లను సహితం అమ్ముకొని సొమ్ము చేసుకున్న వారికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది. ప్రభుత్వంద్వారా ఎలాంటిఅనుమతులు తీసుకోకుండా, మమ్ములను నమ్మించి మాయమాటలు చెప్పి మేము ఇండ్ల స్థలాలు కొనుక్కొనేలా చేసిన ఈ ముగ్గురిపై ప్లాట్లు కొనుగోలు చేసిన వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే లక్షలాది రూపాయలు చెల్లించి వీరిని నమ్మిప్లాట్లను కొనుగోలు చేస్తే..మీరు ఇలామోసంచేశారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రక్క ప్లాట్లను కొనుగోలు చేసినవారు తమ బాధను వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ అధికారులు మరింత ముందుకు వెళ్లి, ఈ అనధికార లే అవుట్ విషయాన్ని జిల్లా కేంద్రంలోని అహుడా అధికారులకు సమాచారం నివేదిక ద్వారా తెలియజేయాలని, అలాగే మాయ మాటలతో ప్రజలను నమ్మించి,ప్లాట్లను అమ్మిన వారికి నోటీసులు ఇచ్చి, వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని హరియాన్ చెరువు గ్రామస్తులు కోరుతున్నారు.

## వినికిడిలోపం ఉన్న వారిని గుర్తించేందుకే సర్వే..

**- లోపం ఉన్న వారికి ప్రభుత్వం ఉచితంగా మిషన్ల పంపిణీ**
**- అందరి సమన్వయంతోనే కార్యక్రమం విజయవంతం అవుతుంది**

ధర్మవరం, నవంబర్ 12 ప్రభాతవార్త


మాట్లాడుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సెల్వియా సల్మాన్

వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని ఆరోగ్యశ్శాఖ మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇన్‌చార్జ్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీఓ హోంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సెల్వియా సల్మాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మెడికల్ ఆఫీసర్లకు, సూపర్‌వైజర్లకు ఆశా కార్యకర్తలకు సమావేశాన్ని


సమావేశంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్లకు, సూపర్‌వైజర్లకు ఆశా కార్యకర్తలు

నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పట్టణం, గ్రామంలో వినికిడి లేని వారిపై సర్వే చేసి నివేదికను తయారు చేయాలని తెలిపారు. ఈ నెల 25వ తేది పోతుకుంట రోడ్డు నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో వినికిడి లోపం ఉన్నవారికి స్క్రీనింగ్ చేసి ఉచితంగా వినికిడి మిషన్ ఇవ్వబడునని తెలిపారు. అనంతరం మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో వినికిడి లోపం ఉన్న వారిని సర్వేలో గుర్తించి అందరికీ న్యాయం జరిగేటట్లు అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పని చేసినప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లతోపాటు బిఎల్టిఓ డాక్టర్ తిప్పయ్యనాయక్, ఆప్తాల్మిక్ ఆఫీసర్, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌పై శిక్షణ తరగతులు

విడపనకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త


శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ షకీలా బేగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళిక 2025-26పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సమర్థమైన నిర్వహణా పద్ధతులు, విధుల సద్వినియోగం, పారదర్శకత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా సేవలను ప్రజలకు త్వరితంగా, సులభంగా అందించే విధానాలు వివరించారు. ఈ శిక్షణలో గ్రామ స్వరాజ్ అభియాన్ లక్ష్యాలు, ప్రణాళిక అమలు, విధుల వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. ఈ శిక్షణ తరగతులు గ్రామ పంచాయతీ సిబ్బందిలో అవగాహన పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో పాలనను మెరుగుపర్చడానికి, ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానం అందచేయడానికి రాష్ట్రీక గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జిఎస్ఎ) ప్రణాళిక కింద ఎంపిడిఓ ఆధ్వర్యంలో రెండు రోజులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు గ్రామీణ ప్రగతికి ప్రాముఖ్యతను కలిగి వుంటాయని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, స్వయంసహాయక సంఘాల విఓ ప్రెసిడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ భవన నిర్మాణంకు నిధులు పెంచాలి.

డి.హీరేహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు


జాతీయ రహదారిపైనున్న పోలీస్ స్టేషను పరిశీలిస్తున్న అధికారులు

బళ్లారి నుండి బెంగళూరు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి 150ఎ పక్కనే ఉన్న డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్ భవనం ల్యాండ్ అక్విజేషన్లో భాగంగా రహదారి నిర్మాణంలో వెళ్ళింది. అందుకు ఎన్‌హెచ్ఎ గతంలో రూ.17లక్షల పైచిలుకు పోలీస్ స్టేషన్ భవనముకు నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. భవన నిర్మాణం ఈ నిధులు చాలటం లేదని డి.హీరేహాళ్ పోలీస్ విభాగం జిల్లా పోలీసు అధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఈ విషయమే కలెక్టర్‌తో చర్చించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం ఆర్డీఓ ఎన్‌హెచ్ఎ పిడి సురేష్, గంగాధర్, ఆర్అండ్‌బి ఏఈ, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లను పరిశీలించారు. అందులో భాగంగా మంగళవారం అధికారులు డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్లో పరిశీలించి ల్యాండ్ అక్విజేషన్ పరిహారం రివైజ్ చేసేందుకు సమాలోచనలు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి నిర్మాణం పనులు జరుగుతున్నప్పటికి రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపార దుకాణాలను, పక్కా ఇళ్లను వాటి యజమానులు ఎందుకు తొలగించలేదని వారికి పరిహారం డబ్బులు అందాయా లేదని అధికారులు వివరించారు. పరిహారం అందుకున్న యజమానులు రహదారి నిర్మాణం పనులకు ఆటంకం కలిగించకుండా తక్షణం షెడ్లు, ఇల్లు తొలగించాలని అధికారులు యజమానులకు సూచించారు.

**విధి నిర్వహణలో తాత్సారం చేయద్దు.. ఆర్డీఓ**

పోలీస్ స్టేషన్ పరిశీలన అనంతరం ఆర్డీవో మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం చేరుకొని తహసిల్దార్ బసవకుమార్, వీఆర్వోలతో రెవెన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో మాట్లాడుతూ ఫిర్యాధుల దినోత్సవంలో వచ్చిన వినతులను మీ పరిధిలోని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు ఇబ్బందులు తొలగించాలని ఆర్డీవో రెవెన్యూ అధికారులను వీఆర్వోలను ఆదేశించారు. రెవెన్యూ పరమేన సమస్యలతో పలువురు భూ యజమానులు కోర్టులో వేసిన కేసులకు కోర్టు ఆదేశాల మేరకు అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆర్డీవో రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తమ సొంత పనులపై వచ్చే వారికి వారి సమస్యలను పరిశీలించి సకాలంలో పరిష్కారం చూపాలని విధుల నిర్వహణలో తాత్సారం చేస్తే చర్యలు తప్పవని ఆయన ఆదేశించారు.

## బెస్ట్‌లో బెస్ట్‌గా ఓరియంటేషన్ ప్రోగ్రాం

**-ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుబ్బారావు**

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త


సమావేశంలో యూనివర్సిటీ నిర్వాహకులు

మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో మంగళవారం అగ్రికల్చర్ బిఎస్‌సి 2024-25 బ్యాచ్‌కు సంబంధించి ఓరియంటేషన్ ప్రోగ్రాంను


కార్యక్రమాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సుదీర్ఘమైన ఉద్యోగ భవిష్యత్తులో కలిగి వున్నాయని సూచించారు. ప్రధానంగా రాయలసీమలో డ్రైలాండ్ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత వాటి సవాళ్లపై వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో చేపడుతున్న విషపూరిత అవశేషాలు కాలక్రమమైన క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమ్యలు దారి తీస్తాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలసలు వెళుతున్న గ్రామీణుల నుండి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో లాభదాయకంగా తగినంత లేకపోవడం దానికి తోడు వర్షపాతం తగ్గిపోవడంతో కరువుకు కారణమవుతుందని అభిప్రాయపడ్డారు. భారతదేశం జిడిపికి వ్యవసాయం యొక్క గణనీయమైన సహకారం, వికసిత్ భారత్ సాధించడంలో పోషించాల్సిన కీలకపాత్రపై యూనివర్సిటీ డీన్ రాంగోపాల్ మెపూరి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ అనురాధ, రిజిస్టర్ జయప్రకాష్, ఫహిజ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ శర్మ, పాల్గొన్నారు.

## ఈ నెల 18న కనకదాసు జయంతికి తరలిరండి.

**రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున.**

కణేకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త:

ఈ నెల 18వ తేదీన శ్రీ కనకదాసు 537జయంతి వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రం కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రభుత్వ లాంచనాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున పిలుపునిచ్చారు. కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, జిల్ల అధ్యక్షులు ఈశ్వరయ్య తదితరులు మంగళవారం కణేకల్లు మండల కేంద్రం నందు కరపత్రాలను విడుదల చేసి కురుబ కులస్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్యావంతులై విద్యా ఉద్యోగ వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా బలపడి చైతన్యవంతులై రాజకీయంగా ఎదగవలసిన సమయం అసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వస్కేరి శివ, ఆలూరు చిక్కన్న,కవిత, నరసింహులు, తిప్పేస్వామి, మంజు, ఆదినారాయణ, మహేష్, నాగరాజు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

కంబదూరు, నవంబర్ 12 ప్రభాతవార్త


ట్రాక్టర్, దొంగలను చూపుత్ను పోలీసులు

ట్రాక్టర్ చోరీ కేసును కంబదూరు పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. కంబదూరులో గత కొద్దిరోజుల క్రితం వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ట్రాక్టర్ చోరీకి గురైంది. అయితే ట్రాక్టర్ చోరీ కేసులో ప్రధాన నింధితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం ఉదయం అండేపల్లి గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు పోలీసులు మీడియాకు వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నీలకంఠేశ్వర ఎస్ఐహెడ్ కానిస్టేబుల్ జాఫర్ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించి దుండగులను పట్టుకున్నారు. ట్రాక్టర్ విలువ సుమారు 4 లక్షల 30వేలు ఉండవచ్చని పోలీసులు వెల్లడించారు. చోరీకి గురైన ట్రాక్టర్‌ను నింధితుల వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# స్కూల్‌కు వేసిన కంచె కట్టింగ్

**-తహశీల్దార్ మారుతిప్రసాద్ చొరవతో స్థానిక పెద్దల సహకారంతో కంచెకు విముక్తి**

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**


స్కూల్‌ను సందర్శించిన తహశీల్దార్

ప్రభుత్వ స్కూల్ రహదారికి అడ్డంగా కంచె వేశారని ఈ నెల 6వతేదీన ప్రభాతవార్తలో "స్కూల్ ముందు జాగా నాది..మీ స్కూల్‌కు దారేది" అనే కథనం ప్రచురితం అయిన నేపథ్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ మారుతిప్రసాద్ స్పందిస్తూ ఆ స్కూల్‌ను సందర్శించి అడ్డంగా వేసిన కంచెను తొలగించి సమస్యను పరిష్కరించారు. మండలంలోని రెడ్డిచెరువు కట్ట వద్ద గల ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్‌కు వెళ్లే దారికి అడ్డంగా అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కంచె వేయడంతో స్కూల్ భవనంలోకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన సంఘటనపై స్థానిక గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్కూల్ సమస్యపై గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణమూర్తి, ఆదినారాయణ, వడ్డే నాగేశప్ప, రవి, శ్రీనివాసులు, నయాజ్‌బాషా, తదితరులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించడంపై స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సోమశేఖర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోరంట్ల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**-ప్రతిభ చూపిన శ్రీచైతన్య, వివేకానంద విద్యార్థులు**

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన మహీధర్ నాయక్, అలాగే వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన అకిబ్‌లు కరాటేలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గోన్సిరో కరాటే అకామడీ నిర్వాహకులు విక్రమ్ తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కరాటే పోటీల ఎంపికలో అండర్-17లో మహీధర్‌నాయక్ వరుసగా రెండవసారి, అలాగే అండర్-17లో అకిబ్ సైతం ఈ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు రాజేష్‌కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## భక్తుల కోలహాలం మధ్య కలశ స్థాపన

డి.హీరేహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త:


భక్తుల ఊరేగింపుగా తీసుకెళుతున్న స్వామివారి కలశం

భక్తుల కోలాహలం ఊరేగింపుగా వెళ్లి గంగ పూజ అనంతరం ఆంజినేయస్వామి గోపురంకు నూతన కలశ స్థాపన గావించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని మలపనగుడి గ్రామంలో గ్రామస్థులు, భక్తులు, దాతల సహాయంతో ఆంజినేయస్వామి నూతన ఆలయం నిర్మించారు. స్వామివారి గోపురంకు అవసరమైన కలశ స్థాపన సందర్భంగా గంగమ్మదేవి దేవస్థానం నుండి గ్రామంలో భక్తులు ఊరేగింపుగా కలశాన్ని తీసుకొచ్చి ఆంజినేయస్వామి ఆలయంకు చేర్చారు. రాత్రి హోమం అనంతరం వేకువ జామున వేద పండితుల మంత్రోచ్చారణతో ఆలయం గోపురం పై కలశంను స్థాపన చేసినట్లు సర్పంచ్ రుద్రేశ్, భక్తులు గోవర్ధన్‌లు తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి - సీఐ


విద్యార్థినులకు చట్టాలపై అవగాహన పరుస్తున్న సీఐ వెంకటరమణ.

డి.హీరేహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త:

విద్యార్థినులకు చట్టాలు, పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, గురుప్రసాద్‌రెడ్డితో కలిసి అవగాహన కల్పించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినీలకు పోక్సో చట్టాలు, బాల్య వివాహాల చట్టం, సైబర్ క్రైమ్ లాంటి చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా ఎస్‌పి రైటింగ్ రాసిన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## దళితులు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతో సాధ్యం

కణేకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త:


సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న దృశ్యం

దళిత అభ్యుదయమే లక్ష్యంగా బడ్జెట్లో ఎస్సీల సంక్షేమం కోసం రూ.18,497కోట్ల భారీగా నిధులను కేటాయించినందుకు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి హనకనహాల్ అంజిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలతో క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళలో దళితులకు ఇచ్చిన మాటతప్పి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి యావత్ దళిత జాతిని నట్టేటముంచాడన్నారు. అభివృద్ధికి అమడదూరంలో ఉంచి దళితులపై పైశాచిక దాడులు జరిపి రాక్షసానందం పొందాడు. రాష్ట్ర వ్యాప్తంగా హత్యలు, అత్యాచారాలు, అవమానాలు చేస్తూ ఆరువేల మందిని రకరకాల ఇబ్బందులకు గురి చేశాడన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే నారా చంద్రబాబునాయుడు మొదట దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో భారీ నిధులను దళిత సామాజికవర్గానికి కేటాయించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ ఉప సర్పంచ్ ఆనంద్‌రాజ్, బిటి రమేష్, చంద్రశేఖర్ గుప్తా, టౌన్ కన్వీనర్ అనిల్‌చౌదరి, ముజ్జు, మాబూసాబ్, రమేష్, వెంకటేష్ చౌదరి, కళేకుర్తి మల్లి, బ్రహ్మసముద్రం శివరాజ్, వన్నూరు స్వామి, ప్రసాద్, తిమ్మరాజు, బెనకల్ రామలింగ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఇంటర్నల్‌స్క్వాడ్

విడపనకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త


ఎరువులను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను వ్యవసాయశాఖ ఇంటర్నల్ స్క్వాడ్ ఏడిఏ వెంకటరాముడు, స్థానిక మండల వ్యవసాయాధికారి పెన్నయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ విత్తనాల దుకాణాల యజమానులు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. జైకిసాన్ జంక్షన్ ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్, ఫారంలను పరిశీలించగా లైసెన్స్‌లో ఇంక్లూజన్ లేనివి పలు రకాల ఎరువులు డిఏపి కాంప్లెక్స్ ఎరువులను, ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ తదితర దాదాపు 5 లక్షల విలువైన ఎరువుల సేల్స్ అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. లూజ్ సంచుల్లో వున్న విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని రైతులు తీసుకున్న బిల్లులు పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. డీలర్లు పురుగుమందులు, ఎరువులను ఎంఆర్‌పి ధరకే అమ్మకాలు చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్‌లు సస్పెన్సన్ చేస్తామని తనిఖీలు జరుగుతున్న సమయంలో ఎవరైనా దుకాణాలు మూసి వేసినా, తనిఖీలకు సహకరించకపోయినా వారి లైసెన్స్ నిలుపుదల చేస్తామన్నారు. గడేకల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగ కంది పంటపై యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి రాఘవేంద్ర పాల్గొన్నారు.

## నాగల్లి రాజుకు ఘన సన్మానం

డి.హీరేహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త:


జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నాగల్లి రాజును సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా తెలుగుదేశం పారీ్ట ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజును ఓబుళాపురం తెలుగుదేశం నాయకులు ఎం. తాయప్ప, బించే బసప్ప, కొల్లారప్ప, మంజు, బసప్పలు ఘనంగా సన్మానించారు. మంగళవారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని శివలింగస్వామి మఠంలో వారు ఆయనకు సన్మానం చేశారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక కావడంతో అభినందనలు తెలిపి ఆయనకు తెదేపా నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## వైసీపీ కన్వీనర్ రాజీనామా

కణేకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త:


మాట్లాడుతున్న వైసీపీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దాదాపు పది సంవత్సరాలుగా కణేకల్లు మండల కన్వీనర్‌గా పనిచేసిన ఆలూరు చిక్కన్న మంగళవారం ఆ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రెస్‌మీట్ పెట్టి ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. తనకు ఆరోగ్యం సరగా లేదని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనలేకపోతున్నందువలన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో మండల నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఆరోగ్యరీత్యా రాజీనామా చేసినట్లు తెలిపారు. 10సంవత్సరాలుగా మా వెంట ఉండి నన్ను ఇంతగా ఎదుగుదలకు చేసిన కార్యకర్తలకు ఎప్పుదు రుణపడి ఉంటానన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానన్నారు.

## రైతాంగాన్ని నిరాశపరిచిన ర్రాష బడ్జెట్

డి.హీరేహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న సిపిఎం మల్లికార్జున

రాష్ట్ర ప్రభుత్వం కెటాయించిన బడ్జెట్లో అటు రైతులకు, ఇటు కూలీలకు ఒరిగిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున విమర్శించారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏపీ రైతు జిల్లా కమిటి సభ్యుడిగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం అసెంబ్లీలో 2024-25ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికలలో సూపర్ సిక్స్ హామీల్లో రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేల ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పీఎంకిసాన్ నిదితో కలిపి రూ.14వేలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించడం దుర్మార్గం ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో పంటలు పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతుల అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్నదాతలకు పెట్టుబడి సాయం రూ.20వేలు ఇవ్వాలని అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ చేస్తామని చెప్పడం తప్ప బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేయలేదన్నారు. విత్తనాల సబ్సీడికి తక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం సాగునీటి ప్రాజెక్టులు హెచ్ఎల్‌సి లైనింగ్ పూర్తికి హంద్రీనివా కాలువ వెడల్పుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం జిల్లా రైతాంగాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దగా చేసిందని ఆయన విమర్శించారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి రైతుల పెట్టుబడుల ఖర్చు తగ్గించి కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి జిల్లాలో ఉన్న రైతులు,కూలీలను ఆదుకోవాలని ఏపి రైతు సంఘం తరుపున జిల్లా కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు.

## వక్ఫ్ మంత్రి జమీర్‌పై జేడీఎస్ ప్రతిఘటన

బళ్లారి, నవంబర్12, ప్రభాతవార్త;

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిపై హేళనగా మాట్లాడిన రాష్ట్ర వక్ఫ్, గృహవసతి శాఖ మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ తీరుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా జేడీఎస్‌కు చెందిన వందలాది మంది కార్యకర్తలు జిల్లాధికారి కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. రాష్ట్ర గవర్నర్‌కు రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. జనతాదళ్(ఎస్)పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు హెచ్.డి.కుమారస్వామిపై మంత్రిజమీర్, చెన్నపట్టణ అసెంబ్లీ క్షేత్రం ఉప ఎన్నికల ప్రచారం ప్రసంగంలో అవహేళనకరంగా కించపరిచి మాట్లాడారని, అతడిపై చర్య తీసుకోవాలని జిల్లా జేడీఎస్ పార్టీ అధ్యక్షులు మీనల్లి తాయన్న డిమాండ్ చేశారు. జమీర్‌అహ్మద్‌ఖాన్‌ను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని, ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో తమ జేడీఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

06ATP27_06ATP27.qxd 12-11-2024 PM 11:09 Page 1



## రాకెట్లలో కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్యా యత్నం

**- మెరుగైన చికిత్సకై ఇరువురిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు**

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త




ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన బోయ శివ, ఈశ్వరమ్మ దంపతుల దృశ్యాలు

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన బోయ శివ, ఈశ్వరమ్మ దంపతులు కుటుంబ కలహాలతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. ఇంట్లో పురుగుల మందుతాగి పడివున్న వారికి స్థానికులు గమనించి ఉరవ కొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతపురం మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. గ్రామస్థులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...గ్రామం లోని బీసీ కాలనీలో నివాసముంటున్న శివ, ఈశ్వరమ్మ దంపతులు వ్యవసాయ కూలీల ుగా జీవనం సాగిస్తున్నారు. వారికి ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబం కలహాలు మొదలైనట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి నుండి గొడవ పడుతున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం శివ బయటకెళ్లి పురుగుల మందు డబ్బాతో ఇంటికొచ్చి తాను బ్రతకనని చనిపోతానంటూ పురుగుల మందు తాగగా అక్కడే వున్న భార్య ఈశ్వరమ్మ అదే డబ్బాలోని పురుగుల మందును తాగినట్లు సమాచారం. అపస్మారక స్థితిలో పడివున్న ఇరువురిని స్థానికులు హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.

## 71 మద్యం బాటిళ్లు స్వాధీనం-వ్యక్తి అరెస్టు

**- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర**

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త




పట్టుబడిన మద్యం బాటిళ్లతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రవిచంద్ర, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సహాసిని సిబ్బంది

మండల పరిధిలోని కోనాపురం, నెరమెట్ల గ్రామంలో ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో 71 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. కోనాపురం గ్రామంలో నిర్వహించిన దాడుల్లో బి.సురేష్ అనే వ్యక్తిను అరెస్టు చేసి అతని వద్ద నుండి 19 బాటిళ్లు, నెరమెట్లలో బి.చిదానంద అనే వ్యక్తి వద్ద నుండి 52 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇరువురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుహాసిని, ఎస్ఐలు నరేష్, పోతులయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

**- రాకెట్ల పీహెచ్‌సీ తనిఖీలో జిల్లా మలేరియా అధికారి ఓబులు**

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త



రాకెట్ల పీహెచ్‌సీను తనిఖీచేస్తున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని, సిబ్బందితో సమావేశమై పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు గ్రామ పంచాయతీలతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ముఖ్యంగా దోమల వ్యాప్తి చేయకుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రజలు మురికినీటిని రోడ్లపైకి వదలకుండా వారికి అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సత్యనారాయణ, రిజర్వు సబ్ యూనిట్ అధికారి గిరిధర్‌రెడ్డి, సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ కుల కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**- ఆప్కో ఛైర్మెన్‌గా సజ్జా హేమలత నియామకం హర్షనీయం**

**- నేతన్న నేస్తం పథకాన్ని కొనసాగించి సాయం అందించాలి**

**- విలేఖరుల సమావేశంలో దేవాంగ సంక్షేమ సంఘం**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవాంగ సంఘం బాధ్యులు

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో దాదాపు అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత కులాలు మాత్రం కార్పొరేషన్లు ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేవాంగ కులానికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి దేవాంగుల అభివృద్ధి సహకారం అందించాలని దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు చంగల మహేష్, మిడత విశ్వనాధ్, ఎం.సి.నాగభూషణం, మిడతల చంద్రమౌళి, నిమ్మల వెంకటరమణ, సాదు వెంకటస్వామి తదితరులు కోరారు. పట్టణంలోని స్థానిక రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆప్కో సొసైటీ ఛైర్మెన్‌గా దేవాంగ కులానికి చెందిన సజ్జా హేమలతను నియమించడం హర్షనీయమని చేనేతలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కలించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి ఏడాదికి 24,000 రూపాయలను గత ప్రభుత్వంలో అందించేవారని తద్వారా చాలా మంది చేనేత కార్మికుల జీవితాలు బాగుపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం కూడా నేతన్న నేస్తం పథకాన్ని అమలుచేసి ఆర్థిక సాయం అందించాలని కోరారు. చేనేత ఉత్పత్తుల మీద జీఎస్టీను రద్దు చేయాలని, ముడిసరుకులు, పరికరాల కొనగోలుకు రాయితీ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆప్కో ఛైర్మెన్ సజ్జా హేమలతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ముక్కర బాలచంద్ర, కటికం మల్లేష్, కటికల వెంకటేశులు, చంగల అమరేష్, గిద్దలూరు సూర్యనారాయణ, గిద్దలూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం

రామగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని కుంటిమద్ది ఉన్నట పాఠశాలకు చెందిన జి.సాత్విక్ అనే విద్యార్థి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి నగేష్‌బాబు తెలిపారు. ఇటీవల నక్కలపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ హాకీ పోటీలో సాత్విక్ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థి ఎంపికపై పాఠశాల హెచ్ఎం అనంత పద్మనాభం, పాఠశాల టీచర్స్, విద్యార్థి తల్లి, లక్ష్మి, తండ్రి మల్లికార్జున, హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య విద్యార్థిని అభినందించారు.

## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని మేడాపురం గ్రంథాలయంలో 57వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, ఈ నెల 14వ తేది నుంచి 19వ తేది వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి చెన్నకేశవులు తెలియజేశారు. ఇవాళ చాలా సందర్భంగా 14వ తేది నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లల దినోత్సవం జరుగుతుందని, 15వ తేది స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, 16వ తేది గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం, కవి సమ్మేళనం, రచయితల, సందేహాల కార్యక్రమం జరుగునని, 17వ తేది, 18వ తేది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం దేశ భక్తి గేయాలు, నిర్వమించడం జరుగుతుందని 19వ తేది, మహిళ సాధికారిపై అవగాహన మహిళా దినోత్సవం, నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

## ఇంటింటికీ జియో ట్యాగ్

అగళి, నవంబర్ 12 ప్రభాతవార్త



జియో ట్యాగ్ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అందులో భాగంగా హార్టికల్చర్ ఉద్యోగి చంద్ర, మండల కేంద్రమైన అగళిలో ఇంటింటికీ వెళ్లి జియో ట్యాగ్ చేస్తున్నారు. మండలంలో ఉన్న అన్ని ఇళ్లకు జియో ట్యాగింగ్ చేస్తామని వారు తెలిపారు.

## ఖాళీకాంబ దేవస్థానంలో కార్తిక మాస పూజలు

అగళి, నవంబర్ 12 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్

అగళి నూతన ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మితమమైన ఖాళీకాంబ దేవస్థానంలో కార్తిక మాస పూజలను ఘనంగా నిర్వహించారు. దేవి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. అభిషేకాలను నిర్వహించారు. ఈ ఖాళీకాంబ దేవి వేడుకలకు జడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## మధూడిలో రెవెన్యూ గ్రామ సభ

అగళి, నవంబర్ 12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రెవెన్యూ సమస్యల పరిష్కారంకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా మధూడి గ్రామంలో సిఎస్‌డిటి భాగ్య లక్ష్మి, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్వేయర్ మారుతి, విఆర్ఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి రైతులనుంచి సమస్యలను స్వీకరించారు. ముఖ్యంగా రెండు లక్షల ఖాతా, జెసి లాగిన్, ఇతర రెవెన్యూ సమస్యలను సభలో వారికి తెలియజేశారు. రెవెన్యూ గ్రామ సభకు రైతులు హాజరయ్యారు.

## ఉచిత న్యాయ సేవా సంస్థపై అవగాహన



ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని శ్రీహరిపురం గ్రామంలో మహిళ శక్తి అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, పాలక వర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల పాత్ర గురించి, మద్యపానం వలన కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాలపై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి బి.కాంచన సమాజంలో మహిళల పాత్ర గురించి క్లుప్తంగా వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహాశక్తి సిఐఓ రమీజా హాజరు కావడం జరిగింది.

## రైతుల సమస్యల పరిష్కారానికే గ్రామ రెవెన్యూ సదస్సులు

**- డిప్యూటి తహశీల్దార్ కె.నవీన్‌కుమార్**

అమరాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డిప్యూటి తహశీల్దార్

మండలంలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు డిప్యూటి తహశీల్దార్ కె.నవీన్‌కుమార్ తెలిపారు. మండలంలోని తమ్మదేపల్లి గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ గ్రామాలకు సంబంధించి గ్రామ రెవెన్యూ సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు సదానందగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి చంద్రప్ప, డీలర్ స్టూడియో హనుమంతు, యువనాయకుడు నాగోనపల్లి మంజునాథ్, నాగరాజు, బంగారప్ప, పంచాయతీ టిడిపి కన్వీనర్ హనుమంతరాయ, శివకుమార్, ఎంపిటిసి నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పిస్తే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం 2, భూ ఆక్రమణల చేసుకున్నారని 2, సర్వే కోసం 2, 22ఎ పరిధిలో 2 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం సభ్యత్వంతోనే మీ దేహానికి శ్రీరామరక్ష

**- గోరంట్ల 4వవార్డులో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త



సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో మండల కన్వీనర్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకులు, కార్యకర్తల బాగు కోసం నూతనంగా చేపడుతున్న సభ్యత్వ నమోదుతో 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి టిడిపి సభ్యత్వ నమోదుతో నాయకులకు శ్రీరామరక్షగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. రాష్ట్ర బిసి సంక్షేమం, జౌళిచేనేతశాఖామంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4వవార్డులోని సంతమార్కెట్ వీధి, పులేరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి, ఎఫ్‌పి షాప్ డీలర్ షేక్‌అజంతుల్లా ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలని సభ్యత్వ నమోదును నిర్వహించారు. టిడిపి సభ్యత్వ నమోదు వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రమాద బీమా తదితర ప్రయోజనాల పట్ల నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి అజంతుల్లా, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి, బీరే వేణుగోపాల్‌రాయల్, మహిళా నాయకురాలు నాగమణి, వాల్మీకి సోము, ముని, ఐటిడిపి శ్రీశైలం, శ్రీనివాసులు, మామిడికాయల హరిప్రసాద్, చైతన్య, ఉస్మాన్, మాజీ వార్డు సభ్యులు సోమశేఖర్, రఫిక్, నబీరసూల్, నబిసాబ్, బాబావలి, సైఫుల్లా, జాఫర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికపై శిక్షణా తరగతులు

**-ప్రత్యేక ప్రణాళిక సమావేశంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్**

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పట్టణంలోని కార్యాలయం సమావేశ భవనంలో మంగళవారం మండల భవిష్యత్తు ప్రణాళిక సమీక్ష సమావేశాలను స్థానిక ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశాలను సూచించారు. 2024-25 సంవత్సర అభివృద్ధి ప్రణాళికలో భాగంఅ మౌళిక సదుపాయాలతో పాటు అభివృద్ధి చేపట్టాల్సిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధుల వినియోగం అనేక విషయాలపై కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి శివన్న, ఏపిఓ వరప్రసాద్, ఏపిఎం నాగమణి, పంచాయతీరాజ్ ఏఇ వరప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మోహన్, వ్యవసాయశాఖ అధికారి మునికృష్ణ, మండల సర్వేయర్ తాతయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రజిత, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక ఏకాదశి పురస్కరించుకుని ప్రత్యేకపూజలు

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా మండలంలోని బసనేపల్లి గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీమహాలక్ష్మి సమేత గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి ఆలయంలో మంగళవారం అర్చకులు సుధీంద్రనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే స్వామివారు. అమ్మవారికి సుగంధద్రవ్యాలతో అభిషేకించి తులసిమాలలతో అలంకరించి పానకం, వడపప్పు నివేదించారు. అనంతరం శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మాజీ కౌన్సిలర్ మృతి పట్ల టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఇన్‌చార్జ్ సంతాపం

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త




మాజీ కౌన్సిలర్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 15వవార్డు మాజీ కౌన్సిలర్, టిడిపి మహిళా నేత గిడ్డెమ్మ మృతి పట్ల మంగళవారం టిడిపి నేతలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, తదితరులు ఆమె భౌతికదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, జనసేన కన్వీనర్లు సురేష్, వెంకటేష్‌తో పాటు పలువురు ఎన్‌డిఏ కూటమి నేతలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీ ఆ కుటుంబానికి అండగా వుంటుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ తరగతులు

అమరాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2025-26 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పరిపాలన అధికారి ఆరాధ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో మొత్తం 8 శాఖల అధికారులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు. ఏఇపిఆర్, ఏఇ ఆర్‌డబ్ల్యుఎస్, ఏపిఎం, ఏపిఓ, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్, వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల విఓలకు శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్లు గ్రామ కార్యదర్శి ఈరన్న, వీరకరియప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి నాగముని, గ్రామ కార్యదర్శులు సుధాకర్, మనోహర్‌శర్మ, నరేష్‌బాబు, మహేష్, జీవన్, ఉష, నాగమణి, గౌరమ్మ, డిజిటిల్ అసిస్టెంట్లు షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ వడ్రంగి సంఘం నూతన కమిటీ ఎన్నిక

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త




డి.షెక్షావలి , ఎస్.పఠాన్‌బాష

విశ్వకర్మ వడ్రంగి సంఘం నూతన పట్టణ కమిటీని మంగళవారం కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డి.షెక్షావలి, ఎస్.పఠాన్‌బాష, ఉపాధ్యక్షులుగా బి.షెక్షావలి, కోశాధికారిగా మజీర్‌హుసేన్, జాయింట్ సెక్రటరీగా జయరాముడును ఎన్నుకున్నారు. సభ్యులుగా శివశంకర్, నజీర్, శర్మాస్, ఎస్‌కె జానీ, బ్రహ్మయ్యతో పాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాడిపత్రి షెక్షావలి, రాయలసీమ కన్వీనర్ నాగరాజు, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్‌బాష, న్యాయవాది కోరి చంద్రశేఖర్, కార్యదర్శి రమణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో వాటిని సాధించుకోవాలని కసాపురం ఆలయ ఇఓ వాణి, టూటౌన్ సిఐ ఏపి మస్తాన్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీసరోజినినాయుడు బాలికల హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రధానంగా విద్యార్థులు వాట్సప్, ఫేస్‌బుక్, సోషల్ మీడియాకు దూరంగా వుండాలని సూచించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ఎన్ శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ దామోదర్, జెవివి జిల్లా నాయకులు చంద్రశేఖర్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్‌పి

అమరాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న దృశ్యం

అమరాపురం పోలీసు స్టేషన్‌ను పెనుకొండ డిఎస్‌పి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హేమావతి గ్రామంలోని హెంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో విశేష పూజలను నిర్వహించారు. హేమావతి దేవాలయంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, ఆలయ అర్చకులు డిఎస్‌పికి ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం అమరాపురం పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాత పోలీసుస్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలను అణిచివేచాలని ఆదేశించారు. అదేవిధంగా హేమావతి గ్రామంలోని వివాద స్థలాన్ని పరిశీలించారు. డిఎస్‌పి వెంబడి మడకశిర సిఐ రాజకుమార్, ఇన్‌చార్జ్ ఎస్ఐ మునిప్రతాప్, హెడ్‌కానిస్టేబుల్ మధుసూదన్, స్థానిక పోలీసులు, తదితరులు వున్నారు.

## రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీనివాసులు ఎంపిక

పెనుకొండ నవంబర్ 12ప్రభాతవార్త

రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాంపురం సర్పంచ్ కె శ్రీనివాసులు ఎంపికయ్యారు. మంగళవారం నాడు అమరావతిలో రాష్ట్ర నాయకత్వం ఆయనను డైరెక్టర్ గా ఎంపిక చేసింది. డైరెక్టర్ గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర మంత్రివర్యులు సవిత కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని తెలిపారు. కురుబల అభివృద్ధికై పాట పాడుతానన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ గా ఎన్నికైన శ్రీనివాసలను స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మిత్రులు ఆయనను అభినందించారు.

## పీజిఆర్‌ఎస్‌పై ప్రత్యేక గ్రామసభలు

**-తాసిల్దార్ నీలకంఠారెడ్డి**

కొత్తచెరువు, నవంబర్ 12 ప్రభాతవార్త



గ్రామ సభలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామపంచాయతీలలో ప్రధానంగా దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూలోని భూ సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడు తున్నాయని తహశీల్దార్ నీలకంఠా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొడపగానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వేములేటిపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ప్రజలు రైతులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఒక పైప్ లైన్ డామేజ్ పై వినతి సమర్పించగా, నూతన పెన్షన్ కొరకు 20 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. హౌసింగ్ కొరకు ఒక వినతిపత్రం సమర్పించగా, గ్రామంలో రస్తా కొరకు 2 వినతులు సమర్పించారు అలాగే నారేపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో నూతన పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పంచాయతీలలో నెలకొన్న పలు సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్ బాబు వీఆర్వో కాటమయ్య ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుండి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

కనగానపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త

రేపు 14వ తేదీ బుధవారం నుండి 20 తేది వరకు గ్రంధాలవారోత్సవాల నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి గోవిందు తెలిపారు. మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు మంగళవారం 57వ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాల ను గ్రంథాలయ అధికారి గోవిందు మండల విద్యాశాఖ అధికారి అరుణ మ్మ చేతుల మీదుగా విడుదల చేశారు. గ్రంథాలయ వారోత్సవాలు 14న ప్రారంభ వేడుకలు,బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన,మాదకద్రవ్యాలపై అవగాహన మరియు పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న నాయకులను స్మరించుకోవటం, 17న కవి సమ్మేళనం, సెమినార్లు రచయితల సందేశాలు, 18నవిద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణ, 19న మహిళా సాధికారత పై అవగాహన,20 న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, చదవడం మాకిష్టం, ముగింపు వారోత్సవాలు బహుమతుల ప్రదానం చేస్తామని గ్రంధాల అధికారి గోవిందు తెలిపారు.

09ATP27_09ATP27.qxd 12-11-2024 PM 11:12 Page 1



## త్వరలో పోలీసుల సమస్యలు పరిష్కరిస్తాం

### -జిల్లా ఎస్పి వి.రత్న

పుట్టపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రజాదర్బార్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి వి.రత్న



ఎస్పికి సమస్యలు విన్నవించుకుంటున్న సిబ్బంది

పోలీసు సంక్షేమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను తొందర్లోనే పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ "దర్బార్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ దర్బార్ లో క్యాజువల్ లీవు, ట్రాన్స్ఫర్స్, టిఎలు, అలవెన్సులు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, జిపిఎఫ్ లోన్, మెడికల్ బిల్లులు, సినియార్టీ లిస్టు మరియు ప్రమోషన్ , బదిలీలు తదితర సమస్యల గురించి జిల్లా ఎస్పీకి సిబ్బంది విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, తన పరిధిలో ఉన్న మీ సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని, మేజర్ గా ఉన్న సమస్యలను ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానన్నారు.ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల సాధక బాధలు తెలుసుకోవడానికే పోలీస్ దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మరిన్ని సౌకర్యాల కోసం ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో సిబ్బందికి ప్రధానంగా ఆరోగ్యం, విద్య సంబంధించిన సమస్యలు తన దృష్టికి వచ్చాయని వీటికి కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. బందోబస్త్, ఎస్కార్ట్ విధులు పట్ల చాల అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏఆర్ సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు. మీ సమస్యలన్నిటికి కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ సమస్యలు తెలుసుకోవడానికి ఎస్పీ పోలీసు దర్బార్ నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా షూస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు ,అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏ ఆర్ డిఎస్పి జడ్.విజయ్ కుమార్, ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐలు వలి, మహేష్, డిసిఆర్బిసిఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ లు ఏఆర్ సిబ్బంది, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు .

## ఫోక్సో కేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష

పుట్టపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త



జిల్లా ఎస్.పి.విరత్న

ఫోక్సో చట్టం క్రింద నమోదు చేసిన కేసులో గురువారం న్యాయమూర్తి రాజ్య లక్ష్మి నిందితుడికి యావజ్జీవ శిక్ష విధించినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్పి వివరాల వెల్లడిస్తూ జిల్లా పరిధిలోని గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామంలో 2020 నవంబర్ 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఓ బాలిక (5) తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లిగా, సదరు బాలిక వారి ఇంటి వద్ద ఆడు కొను చుండగా పై తెలిపిన ముద్దాయి బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంటిలోని పిలుచుకుని పోయి మానభంగం చేయడం జరిగిందన్నారు. సదరు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు గోరంట్ల సిఐ జయ నాయక్ కేసు నమోదు చేసి, అప్పటి అనంతపురం దిశమహిళడిఎస్పి ఎ.శ్రీనివాసులు(ప్రస్తుత సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ) కేసును దర్యాప్తు చేసి, దర్యాప్తు అనంతరం, ఫోక్సు కోర్టులో ఛార్జ్ షీట్ దాకాలు చేశారు.ఈ కేసు లో జడ్జి రాజ్యలక్ష్మి 10 మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున మంగళవారం ముద్దాయికు జీవిత ఖైదు జైలు శిక్ష రూ.1000/ల జరిమానా విధించినట్లు తెలియజేశారు. బాధితురాలకు 10 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని గౌరవ జడ్జి గారు ఆదేశించారుఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా ఈ కేసును పిపి ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారన్నారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు గోరంట్ల సీఐ శేఖర్ పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ ఎఎస్ఐ శ్రీనివాసులు, కోర్టు హెడ్కానిస్టేబుల్ 1176 వి.వి.నాయక్ కోర్టు పిసి 43 సుధాకర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి,లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితుడికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేసినా ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వి.రత్న ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

పుట్టపర్తి(కల్చరల్), నవంబర్ 12, ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు

57వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ టీ. యస్. చేతన్, ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ కార్యదర్శ రమా, సత్యాసాయి జిల్లా డి. ఈ. ఓ. కిష్టప్పలు ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు ఈ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సెక్రెటరీ తెలియజేసారు. 14న గ్రంథాలయ వారోవ్సాల ప్రారంభం, బాలల దినోత్సవం,15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ, ఉద్యమకారులను స్మరించుట, 17న కవి సమ్మేళనం, 18 న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ వ్యాసరచన, క్రీడా పోటీల నిర్వహణ, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమలతో వారోత్సవాలు ముగుస్తాయని కార్యదర్శి రమా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు జయరాం, రామంజీనమ్మ, జయసింహరాజు, కాజామొద్దీన్, వెంకటరమనప్ప, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్గా బులుగుండ్ల శ్రీనివాసులు

కొత్తచెరువు ,నవంబర్ 12, ప్రభాతవార్త



బులుగుండ్ల శ్రీనివాసులు

రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్గా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం గోరంట్ల పల్లి గ్రామానికి చెందిన బులుగుండ్ల శ్రీనివాసులు ఎంపికయ్యారు. మంగళవారం అమరావతిలో రాష్ట్ర నాయకత్వం ఆయనను డైరెక్టర్గా ఎంపిక చేసింది. డైరెక్టర్ గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర మంత్రివర్యులు సవితలకు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె.పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని తెలిపారు. కురుబల అభివృద్ధికై పాటుపడుతానన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ గా ఎన్నికైన బి.శ్రీనివాసలను స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మిత్రులు అభినందించారు.

## ఆశావర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి- సిఐటియు.

పుట్టపర్తి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త



డియంహెచ్ఓ కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు,ఆశావర్కర్లు,

గత ప్రభుత్వంలో ఏపి ఆశావర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల మేరకు జీఓ ను విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల ఆర్టీఓల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ మంజువాణికి ఆశావర్కర్ల యూనియన్ సిఐటియు జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేష్,ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్,జిల్లా ఆశా వర్కర్లు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వినతిపత్రం కార్యలయంలో అందజేశారు.వెంటనే స్పందించిన డిఎంహెచ్ఓ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన విషయాన్ని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మహాలక్ష్మి, హనుమక్క, అంజనమ్మ, రాజేశ్వరి, రజియా, గాయత్రి, సహాయకార్యదర్శి గంగులమ్మ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో మంగళకర విద్యార్థుల ప్రతిభ

పుట్టపర్తి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త



గెలుపొందిన విద్యార్థులు అధ్యాపక బృందం.

శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కోల్లేట్ గ్రూప్ సి వాలీబాల్ పోటీలలో మంగళకర డిగ్రి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 8910 తేదీలలో గువతకల్లు ఎస్ ఎస్ జి ఎస్ కళాశాలలో జరిగిన గ్రూప్ సి ఫుట్బాల్ పోటీలలో మంగళకర జట్టు విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేష్ బాబు,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు.

## రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



రైల్వే సంఘ్ నేతలు మాట్లాడుతున్న దృశ్యం

రైల్వేలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రైల్వే సంఘ్ కృషి చేస్తోందని ఆ సంఘం జాతీయ కార్యదర్శి రాఘవయ్య పేర్కొన్నారు. డిసెంబర్లో జరగనున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో భాగంగా ఆయన మంగళవారం స్థానిక డీజిల్ షెడ్లో విస్తృతంతగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. రైలు ఇంజన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, కుళ్లాయప్ప, రాజశేఖర్రెడ్డి, కృష్ణమోహన్, సుధాకర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్గా టిసి వరుణ్ ఎంపిక పట్ల హర్షం

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



జనసేన నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

అహుడా చైర్మన్ గా జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ను ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గ బాధ్యుడు ఆ పార్టీ నేత మణికంఠ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఆర్అండ్బి అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యతలు చేపట్టిన టిసి వరుణ్ ఈ నెల 14న జిల్లాకు వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికేందుకు కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సురేష్, వెంకటేష్, నాగయ్య, బ్రహ్మయ్య, ఓబులేసు, అశ్వనాగప్ప, హసన్బాష, రమేష్, గోపాల్, పాల్గొన్నారు.

## న్యాయవాదులకు టిడిపి సభ్యత్వం

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో టిడిపి లీగల్ సెల్ సభ్యులు అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదును రెన్యువల్ చేసుకోవడం జరిగింది. గుత్తిలోని ఆయన నివాసంలో పలువురు న్యాయవాదులు పార్టీ సభ్యత్వం రెన్యువల్, కొత్త సభ్యత్వాలు చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ లీగల్ సెల్ ఫక్రుబాష, జిల్లా టిడిపి లీగల్ సెల్ లక్ష్మినారాయణ, గుత్తి మండల లీగల్ సెల్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాసులు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి నియోజకవర్గం ఇన్చార్జ్గా బి.శ్రీనివాసరాజు

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త



బి.శ్రీనివాసరాజు

బహుజన సమాజ్పార్టీ గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జ్గా పట్టణానికి చెందిన బి.శ్రీనివాసరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం నుండి నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. వరుసగా ఐదవ సారి ఆయన ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా పార్టీ అధినాయకత్వానికి, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### - పట్టణ ప్రజలకు ఏఇ కొండారెడ్డి సూచన

ధర్మవరం, నవంబర్ 12 ప్రభాతవార్త



పట్టణంలోని మార్కెట్ యార్డు విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తులకై ఈ నెల 13వ తేది బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మార్కెట్ యార్డ్ సబ్స్టేషన్ పరిధిలోని శాంతినగర్, మున్సిపల్ ఆఫీస్, కదిరి గేట్, చంద్రబాబు, నగర్, శివానగర్, కేశవనగర్, చిన్నూరు, గోట్లూరు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కొండారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

### -రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ప్రమాదం

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామాంజినమ్మ, ఎర్రిస్వామి, దుగ్గమ్మ, సురేష్

మండల పరిధిలోని బూదగవి కొండ వెజిటేబుల్ నర్సరీలవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒక ద్విచక్రవాహనంలో వస్తున్న వజ్రకరూరు మండలం గడేహోతూరుకు చెందిన వృద్ధురాలు రామాంజినమ్మతోపాటు ఆమె కొడుకు ఎర్రిస్వామి, కోడలు దుగ్గమ్మ, మరొక ద్విచక్రవాహనంలో వెళుతున్న కర్నాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన సురేష్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సమాచారహక్కు చట్టంపై శిక్షణ

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త



డిప్యూటి తహశీల్దార్లకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

రాష్ట్ర సమాచార హక్కు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సబ్డివిజన్ పరిధిలోని డిప్యూటి తహశీల్దార్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీఓ శ్రీనివాస్ సమక్షంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు లాలూనాయక్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్లు సమాచారహక్కు చట్టం గురించి వివరించారు. అప్పీల్దారుడు సమాచారం అడిగిన వెంటనే ఎందుకు ఏమిటి కాదు కూడదు అనకుండా ఇవ్వాలన్నారు. ఎవరైనా సమాచారహక్కు చట్టంపై నిర్లక్ష్యం వహిస్తే ఆయా అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి, వజ్రకరూరు, విడపనకల్లు, యాడికి, పామిడి, పెద్దవడుగూరు మండలాల డిప్యూటి తహశీల్దార్లు, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాయల్ కొండయ్య, ట్రెజరర్ మల్లికార్జున, న్యాయవాది వీరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరును విజయవంతం చేయండి

పుట్టపర్తి టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త

సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 14న చేపట్టిన ప్రజా పోరు యాత్రలో భాగంగా జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో మంళవారం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం లో సిఐటియు నాయకులు ఈ ఎస్ వెంకటేష్, సాంబశివ, వ్యవసాయ కార్మిక నాయకులు వెంకటేష్, సిద్దు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నాన్పుడు ధోరణి అవలంబిస్తుందని, ఉచిత గ్యాస్ ,ఉచిత ఇసుక, ప్రవేశపెట్టినా వాటికి పలు నిబంధనలను చూపించి ప్రజలకు అందకుండా చేస్తున్నారని, గతంలో ఇసుక ఐదువేలకే లభిస్తూ ఉంటే ఇప్పుడు అది 8000 అవుతోందని ఇసుక విధానంలో మార్పు తేవాలని, మహిళల పట్ల రోజురోజుకు పెరిగిపోతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జిల్లాకు ప్రాధాన్యత లేదని, సూపర్ సెక్స్ పథకాలకు బడ్జెట్లో స్థానం లేదని మరి వాటిని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. విద్యుత్ బిల్లు విషయములో ఎప్పుడో వాడిన విద్యుత్తుకు ఇప్పుడు బిల్లులు దండుకోవడం న్యాయమానీ ప్రశ్నించారు. పేదలకు ఐదు లక్షలు గృహాలను మంజూరు చేస్తామని నేటికి దాని ఊసే లేదని విధివిధానాలు ప్రకటించలేదని తెలిపారు. కొత్త జిల్లాలలో శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని, ఒక్కొక్క జిల్లాలలో దాదాపు 200 కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలో జిల్లా కార్యాలయాలకు బడ్జెట్ కేటాయింపు లేదని ఇది సరైంది కాదని దీనిని సవరణ చేయాలని సిపిఎం పార్టీ తరఫున ఆయన కోరారు.ఫోటో: గోడ పత్రికలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది..


సత్యసాయి జిల్లా వైద్యము నవంబర్ 12 ప్రభాతవార్త..

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ దేవాలయం వద్ద దత్త ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ప్లాస్టిక్ నిర్మూలనకై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి ప్రశాంతి నిలయం ప్రశాంతతకు, శుభ్రతకు మారుపేరుగా ఉన్నప్పటికీ పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకం ద్వారా రోడ్ల పైన డ్రైనేజీలలో ప్లాస్టిక్ కవర్లు వేయడం వల్ల శుభ్రతకు లోటు కలుగుతోందని, ప్లాస్టిక్ వాడటం వల్ల అనేక రకమైన క్యాన్సర్ కారకాల ఉత్పాదకాలు పెంపొందడం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రశాంతి నిలయ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని. ప్లాస్టిక్ నిర్మూలనకు మున్సిపాలిటీ వారు కూడా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకూటి ఆదినారాయణ, బిజెపి జిల్లా నాయకుడు కొండమరాజు, కత్తి రాజారెడ్డి బాల పుట్టపర్తి బిజెపి మండల కన్వీనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: సత్యసాయి జిల్లా వైద్యం 1 ప్లాస్టిక్ నిర్మూలనకై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

## కారుణ్య నియామక ఉత్వర్వులు అందించిన ఎస్పి

### - రూ.5 లక్షల చెక్కు పంపిణీ

పుట్టపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త



కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న

జిల్లాలోని కొత్తచెరువు మండలం, ఎర్రవల్లి గ్రామానికి చెందిన హోంగార్డ్ చెన్నప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య చంద్రకళకు కారుణ్య నియామకం కింద జిల్లాఎస్పి వి.రత్న ఉద్యోగం నియామక ఉత్తర్వులను అందించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డ్ నాగప్ప, భార్యకి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియ చెక్కును ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మీకుఏటువంటి సమస్యలు ఉన్నా పోలీసు శాఖ అండగా ఉంటుందని, ఎప్పుడైనా తనను నేరుగా కలవచ్చు అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, ఏవో సుజాత, ఆర్ఐలు వలి, మహేష్, ఏఆర్ ఆర్ఎస్ఐ షౌకత్ అలీ, షామీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 195 చెరువులకు కృష్ణా జలాలు తీసుకురావడమే నా ఆశయం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ నవంబర్ 12 ప్రభాత వార్త

పుట్టపర్తి నియోజకవర్గం లోని 195 చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకురావడమే నా ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి లోని నీటిపారుదల శాఖ మంత్రి సచివాలయంలో మంగళవారం ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి 195 చెరువుల ప్రాజెక్టు వివరాలను మంత్రికి వివరించారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓడి చెరువు, అమడుగురు, నల్లమాడ మండలాలోని చెరువులకు ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించేందుకు మూడు కోట్ల 60 లక్షల తో డిపిఆర్ ప్రాజెక్టుకు మంజూరు చేసినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పథకం మరుగున పడిపోయిందన్నారు. 2014లో టిడిపి ప్రభుత్వంలో తయారుచేసిన డిపిఆర్ ప్రాజెక్టుకు అనుగుణంగా 195 చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీని దృష్టిలో ఉంచుకొని వైసీపీ నేతలు ఎన్నికల ముందు 195 చెరువులకు నీళ్లు ఇస్తామని అధికారంలోకి వచ్చాక ఒక చుక్క నీరు కూడా చెరువులకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. చెరువులకు నీరు అందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లెకు హామీ ఇచ్చారు. ఫోటో: నీటిపారుదల శాఖ మంత్రితో మాజీ మంత్రి పల్లె

## ఉల్లాసంగా ఉల్లాస్ విజయవంతం చేద్దాం..

తాడిమర్రి, నవంబర్ 12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ సత్యనారాయణ



సభకు హాజరైన సభ్యులు

మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉల్లాస్ కార్య క్రమాన్ని ఉల్లాసంగా విజయవంతం చేద్దామని ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఐకెపి భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి పది మంది అభ్యసకులకు ఒక వాలెంటీర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని వాలెంటరీ టీచర్లు, విఓఏ తమ పరిధిలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చాల్సి ఉందన్నారు. జీవిత కాల అభ్యాసంలో భాగంగా మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, డిజిటల్ లెటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, వృత్తి నైపుణ్యం తదితర వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. వాలెంటీర్లు సేవా భావంతో పనిచేసి తాడిమర్రి మండల అక్షరాస్యత శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ రమణ, ఎంఇఓ కృష్ణమోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాములమ్మ, ఏపిఎం, ఏపిఎంఎఫ్ఈఓ, సిసిఎస్, విఓస్, వాలెంటీర్లు, జేసిఓ, ఎంఎస్ఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జిలో నీరండి

### - శాశ్వత పరిష్కారం చూపండి

### - మున్సిపల్ అధికారులకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, నవంబర్ 12 ప్రభాతవార్త



రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పరిశీలిస్తున్న అధికారులు

ధర్మవరం కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి శాశ్వత పరిష్కారం దిశగా పనులను ప్రారంభించాలని ధర్మవరం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ రైల్వే, మున్సిపల్ అధికారులకు ఆదేశించినట్లు ఎన్డీఏ కార్యాలయ ఇన్చార్జ్ మంత్రి అనుచరులు హరీష్బాబు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి శాశ్వత పరిష్కార దిశగా వాటర్ ప్రాబ్లమ్ ఉండగా దానిని శాశ్వత పరిష్కారం కోసం రైల్వే, మున్సిపల్ అధికారులతో చర్చించి అండర్ బ్రిడ్జిని పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎన్డిఏ ఇన్చార్జ్ హరిబాబు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, మాధవరెడ్డి, బిల్లే శ్రీనివాసులు, రైల్వే మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఎస్కెపి కళాశాలలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో మంగళవారం కళాశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కళ్యాణ్చక్రవర్తి, డాక్టర్ హరిత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. 21 సంవత్సరాలు దాటిన తరువాతనే వివాహం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు సేఫ్టీటచ్, అన్సేఫ్టీటచ్పై అవగాహన కలిగి వుండాలన్నారు. ప్రధానంగా సోషల్ మీడియాకు దూరంగా వుంటూ బాగా చదువుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మలత, వార్డు హెల్త్ కార్యదర్శి సౌజన్య, ఆశాకార్యకర్త చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్పై అవగాహన కల్పించిన గ్రామీణ పోలీసులు

ధర్మవరం, నవంబర్ 12 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చట్ట పరిధిలో గ్రామ ప్రజలు జీవించాలి, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన సిబ్బందితో పాటు మండల పరిధిలోని తుంపర్తి గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. గొడవలకు దూరంగా ఉండాలని మద్యానికి బానిస అయితే కుటుంబం నాశనం అవుతుందని, సైబర్ క్రైమ్పైన కూడా అవగాహన కల్పించారు. చిన్నపాటి గొడవలతో కోర్టు మెట్లు ఎక్కవద్దని, సహనంతో సమస్యను పరిష్కరిస్తే తప్పక విజయం సాధిస్తారని ఆయన తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలు నాటుసారాకు అక్రమ మద్యానికి దూరంగా ఉంటూ జీవనం కొనసాగించాలన్నారు.

## ఇంటర్నేషనల్ టోర్నీలో భారత్ స్టార్ జ్యోతికి కాంస్యం



**హైదరాబాద్:** జేవీడీ ఓపెన్ ఇండోర్ ఆర్చరీ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ ప్లేయర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ కాంస్య పతకాన్ని సాధించింది. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ టోర్నీలో జ్యోతి సురేఖ 900 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని సంపాదించింది. 18మీటర్ల దూరం ఉన్న లక్ష్యంవైపు ఆయాప్లేయర్లు 30బాణాలను మూడుసార్లు చొప్పున సంధించారు. నిర్ణీత 90 బాణాల తర్వాత సురేఖతో పాటు, ఇటలీకి చెందిన ఎలీసా రోనెర్, కొలంబియాకు చెందిన అలెజాండ్రా ఉస్కియానో, స్పెయిన్‌కు చెందిన ఆండ్రియా మునోజ్ 900 పాయింట్లు స్కోరు చేసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. అయితే పతకాల వర్గీకరణ కోసం కేంద్ర బిదువుపై కొట్టిన అత్యధిక షాట్‌లను పరిగణలోకి తీసుకున్నారు.ఫలితంగా ఎలీసా రోనెర్‌కు స్వర్ణ పతకం,అలెజాండ్రాకు రజతం, జ్యోతిసురేఖకు కాంస్యపతకాలు ఖరారయ్యాయి. కాగావరల్డ్ వర్సిటీ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షూటర్ మద్దినేని ఉమా మహేశ్ త్రుటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకున్నాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో ఉమా మహేశ్ 208.8 పాయింట్లు స్కోరు చేసి నాలుగో స్థానంలో నిలిచాడు.

## భారత్ నంబర్ వన్‌గా రష్మిక




**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సింగిల్స్ విభాగంలో భారత్ నంబర్ వన్ ప్లేయర్‌గా హైదరాబాద్‌కు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక అవతరించింది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ర్యాంకింగ్స్‌లో 22 ఏళ్ల రష్మిక రెండు స్థానాలు పడిపోయి 302వ స్థానంలో నిలిచింది. మూడు నెలలుగా భారత్ నవంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ ప్లేయర్ యామలపల్లి సహజ పాయింట్ల పట్టికలో ఏకంగా 18 స్థానాలకు పడిపోవడంతో 304వ ర్యాంక్‌కు దిగిపోయింది. ఇదే రష్మికకు కలిసొచ్చింది. దీంతో భారత్ నవంబర్ వన్‌గా సహజ స్థానానిన రష్మిక దక్కించుకుంది. అలాగే భారత్‌కే చెందిన అంకిత రైనా పాయింట్ల పట్టికలో 306వ ర్యాంక్‌లోను, వైదేహీ 405వ ర్యాంక్‌లో ఉన్నారు.

## చెన్నై గ్రాండ్ మాస్టర్స్ విజేత అరవింద్




**ఢిల్లీ:** యువగ్రాండ్ మాస్టర్, భారత్‌కు చెందిన అరవింద్ చిదంబరం చెన్నై గ్రాండ్ మాస్టర్స్-2024 టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. చివరి వరకూ వరుసగా అమెరికా, ఇరాన్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్లపై ఆధిక్యాన్ని సాధించి టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో వరుసగా రెండు విజయాలు నమోదు చేసిన అతడు అమెరికాకు చెందిన లెవొన్ అరోనియన్‌ను ఓడించి టైటిల్ విజేతగా నిలిచాడు. ఆరో రౌండ్‌లో ఇరిగేసి అర్జున్‌ను ఓడించిన అరవింద్ ఏడో రౌండ్‌లో ఇరాన్ ఆటగాడు పర్హామ్ మగ్‌సూద్‌ను చిత్తు చేయడంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి నిలిచి టైటిల్ రేసులోకి దూసుకొచ్చాడు. 4.5 పాయింట్లతో అరవింద్, అరోనియన్, అర్జున్ సాధించడంతో ఫైనల్ పోరు టైబ్రేక్‌కు దారితీసింది. ప్లే ఆఫ్‌లో అరవింద్‌కు బై దక్కగా అరోనియన్, అర్జున్ గ్రాండ్ ఫైనల్ కోసం తలపడాల్సి వచ్చింది. ఫైనల్లో అర్జున్, అరోనియన్ మధ్య జరిగిన మూడు మ్యాచ్‌లలో ఒకటి డ్రాగా ముగియగా, ఇరువురు తలా ఓ విజయం సాధించి 1.5 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ రౌండ్ రాబిన్ దశలో మెరుగైన పాయింట్లతో అరోనియన్ గ్రాండ్ ఫైనల్‌కు అర్హత సాధించగా, అర్జున్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక ఫైనల్లో అరవింద్ టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు.

## సస్పెండైన అధికారికి భారీగా ఫాలోయర్లు

**తిరువనంతపురం, నవంబరు 12:** సీనియర్ అధికారిని బహిరంగంగా విమర్శించి క్రమశిక్షణ కారణాలతో సస్పెండ్ అయిన కేరళ ఐఎఎస్ అధికారి ఎన్‌ప్రశాంత్ ఆకాకు ఫేస్‌బుకన్‌లో మూడు లక్షలు, ఇన్‌స్టాగ్రామ్‌లో 50 లక్షలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నట్లు తేలింది. ప్రజలకు చేరువ అయ్యేందుకు సోషల్‌మీడియా ఉత్తమ వేదిక అని ఆయన అన్నారు.

ఒక సీనియర్ అధికారిపై ఆయన చేసిన సోషల్‌మీడియా విమర్శలే ఆతడిని ఇబ్బందుల్లోకి నెట్టి ప్రభుత్వం ఆయనపై క్రమశిక్షణ వేటువేసేందుకు కారణం అయింది. 2007 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అదనపు ప్రధాన కారనయదర్శి ఎ జయతిలక్‌నున సైకోపాత్‌గా అభివర్ణించారు. ఆయనపై నిరాధారమైన వార్తా వానయఖ్యలు పోస్టుచేసారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వ చర్యను అనుసరించి తనకుతాను విజిల్‌బ్లోయర్ అని చెప్పాడు.

## ఐపిఎల్ మెగా వేలంలో.. ఆటగాళ్లపై కోట్ల వర్షం

### తక్కువ ప్లేయర్ల రిటైన్‌తో భారీ స్కెచ్

### అత్యధిక పర్స్ వేల్యూతో బరిలోకి ఫ్రాంచైజీలు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 మెగా వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లపై కోట్ల రూపాయలను కుమ్మరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ నెల చివరి వారంలో జరగనున్న మెగా వేలానికి ముందునే పలు ఫ్రాంచైజీలు రిటైన్ పేరుతో కొందరు ప్లేయర్లను అత్యధికంగా రెండంకెల కోట్ల రూపాయల మేర కొనుగోలు చేశాయి. ఈ మేరకు కొన్ని జట్లు తక్కువ మంది ప్లేయర్లను రిటైన్ చేసుకుని ఎక్కువ పర్స్ విలువతో ఈ మెగా వేలానికి రానున్నాయి. మొత్తం 10 ఫ్రాంచైజీలు ఉండగా, వాటిలో కొన్ని కోట్ల రూపాయల అత్యధిక పర్స్ విలువతో వేలంలో దిగేందుకు భారీ స్కెచ్ వేశాయి. రాబోయే సీజన్ కోసం మెగా వేలానికి ముందు చాలా ఫ్రాంచైజీలు 5 నుండి 6 గురు ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. అయితే అదే సంఖ్యలో ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకు ప్రతీ ఫ్రాంచైజీ భారీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిబంధన ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ నిలుపుదల కోసం రూ.75 కోట్ల వరకూ వెచ్చించే అవకాశం ఉంది. అదే విధంగా ఈ సారి మె గా వేలం కోసం క్రికెట్ బోర్డు అన్ని ఫ్రాంచైజీల మర్స్ మనీని ఒక్కో జట్టుకు రూ.120 కోట్లగా నిర్ణయించింది. ఈ సారి తక్కువ ప్లేయర్లను రిటైన్ చేసుకుని అత్యధిక పర్స్ మనీతో మూడు ఫ్రాంచైజీలు వ్యూహాత్మకంగా మెగా వేలంలోకి దిగుతున్నాయి. మొత్తం 10 ఫ్రాంచైజీలలో తక్కువ ప్లేయర్లను రిటైన్ చేసుకుని ఎక్కువ పర్స్ మనీ రూ.110.50 కోట్లతో పంజాబ్ కింగ్స్ మెగా వేలంలోకి దిగుతోంది. ఈ ఫ్రాంచైజీ కేవలం శశాంక్ సింగ్, ప్రభసిమ్రాన్ సింగ్‌ను మాత్రమే ఉంచుకుంది. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము రూ.9.50 కోట్లు పోను, ఈ ఫ్రాంచైజీ పర్స్‌లో ఇంకా రూ.110.50 కోట్లు మిగిలి ఉన్నాయి. ఈ మొత్తంతో వేలంలో భారీగా ప్లేయర్లను కొనుగోలు చేసేందుకు పంజాబ్ బిగ్ ప్లాన్ చేసింది. ఇక ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఒక్కసారి కూడా ట్రోఫీని గెలవ లేదు. ఐపీఎల్ రాబోయే సీజన్‌లో కేవలం ముగ్గురు ఆటగాళ్లపైనే విశ్వాసం ఉంచింది. విరాట్ కోహ్లీతో పాటు, రజత్ పటీదార్, యశ్ దయాల్‌లను తన వద్దే ఉంచుకుంది. వీరికి చెల్లించే రూ.37 కోట్లు పోను, ఇప్పుడు బెంగుళూరు పర్స్‌లో రూ.83 కోట్లు మిగిలాయి. ఈ సొమ్ముతో వేలంలో ప్లేయర్లను కొనుగోలు చేయనుంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ రూ.76.25 కోట్ల పర్స్ మనీతో వేలంలోకి దిగుతోంది. వచ్చే ఐపీఎల్ 18వ సీజన్ కోసం ఢిల్లీ నలుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకుంది. వీరిలో నికోలన్ పురాన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోని ఉన్నారు. వీరిని నిలుపుకోవడానికి ఈ ఫ్రాంచైజీ అత్యధిక డబ్బును పూరన్‌పై ఖర్చు చేసింది. రూ.21 కోట్లతో అతడిని రిటైన్ చేసుకుంది. ఈ ఐదుగురికి మొత్తంగా రూ.51 కోట్లను ఖర్చు చేయగా, ఇంకా రూ.69 కోట్ల పర్స్ విలువతో మెగా వేలంలోకి ప్రవేశిస్తోంది.

## శ్రీలంక 115 పరుగులకే ఆలౌట్

### 9 వికెట్లతో చెలరేగిన పాకిస్థాన్ పేసర్లు







**ఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ పేసర్లు చెలరేగిపోయారు. కషిఫ్ అలీ, ఖుర్రమ్ షెహజాద్ ఇద్దరు కలిసి 9 వికెట్లు పడగొట్టారు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 115 పరుగులకే ఆలౌటైంది. కషిఫ్ అలీ నాలుగో ఓవర్‌లో తొలి వికెట్ ఒషాడో ఫెర్నాండోను పడగొట్టాడు. అనంతరం ఖుర్రమ్ షెహజాద్ అహాన్ విక్రమసింఘేను పెవిలియన్‌కు పంపాడు. కొత్త బంతితో చెలరేగిపోయిన కషిఫ్ 8వ ఓవర్‌లో ఉగ్రరూపం దాల్చాడు. ఈ ఓవర్‌లో అతను 2 వికెట్లు నిపున్ ధనంజయ, పవన్ రత్నాయకేను పడగొట్టాడు. దీంతో శ్రీలంక జట్టు 14 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత బరిలోకి దిగిన సోనలన దినుష్ 110 బంతులోలన 30 పరుగులు, పసిందు సూరియబండార 84 బంతుల్లో 28 పరుగులు చేసి కొద్ది సేపు వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. వీరిద్దరి పుణ్యమా అని శ్రీలంక 100 పరుగుల మార్కును దాటింది. నిప్పులు చెరిగే బంతులతో బెంబేలెత్తించిన కషిఫ్ ఈ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు. ఖుర్రమ్ షెహజాద్ 4 వికెట్లు నేలకూల్చాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్తాన్ తొలి రోజు ఆట ముగిసే సమయానకిః 2 వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసింది. పాక్ ఆదిలోనే కెప్టెన్ మొహమ్మద్ హురైరా వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత కొద్ది సేపటికే అబ్దుల్ ఫసీ కూడా ఔటయ్యాడు. అలీ జర్యాబ్ 18 పరుగులతో, మొహమ్మద్ సులేమాన్ 11 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు పాకిస్థాన్ ఇంకా 49 పరుగులు వెనకబడి వుంది. వాతావరణం అనుకూలించని కారణంగా తొలి రోజు కేవలం 57.1 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది.

# వాణిజ్యం

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. ఈ సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచి, తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 257 పాయింట్లు నష్టపోయి 23,883.45 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ జీవనకాల కనిష్టమైన 84.40రూపాయలకు చేరింది. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసింది. సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగింది.




## ఎగుమతులు పెంచాలని ఆపిల్ ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఆపిల్ కంపెనీ దాని ముఖ్య సరఫరాదారుల సహకారంతో 2026-27 ఆర్థికసంవత్సరం నాటికి గ్లోబల్ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో 32 శాతం భారత్‌లో సమీకరించడానికి ప్రతిష్టాత్మకంగా పని చేస్తుంది. భారత దేశంలో అందుబాటులోఉన్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం ద్వారా 2027ఆర్థిక సంవత్సరం చివరినాటికి భారతదేశంలో ఐఫోన్‌ల ఉత్పత్తి విలువను 34 బిలియన్ల డాలర్లకు మించి అందించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఈ విలువ 18 బిలియన్ల డాలర్లకు పెరుగుతుందని నిపుణులు అంచనా వేశారు. అలాగే మార్కెట్ విలువ 27 బిలియన్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్ధ భాగంలో మాత్రమే 9 బిలియన్ల డాలర్ల ఫ్రైట్‌ఆన్‌బోర్డ్ ఉత్పత్తి విలువను అంచనా వేశారు . ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో భారతదేశం 1718 శాతంగా ఉంది. అలాగే ఉత్పత్తి విలువ పరంగా 14 శాతం వాటాను కలిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ సక్సెస్ మోడల్ అయిన ఐఫోన్16 సిరీస్ ఫోన్లను ఎక్కువగా భారత దేశంలో ఉత్పత్తి చేస్తున్నందున ఉత్పత్తి విలువతోపాటు అమ్మకపు విలువ ఈఆర్థిక సంవత్సరంలో అధికంగా ఉంది. ఆపిల్‌తో పాటు ఆ కంపెనీ సరఫరాదారులతో భారతదేశ ప్రభుత్వ చర్చలు ఈ ప్రతిష్టాత్మక ఉత్పత్తి లక్ష్యాలను సులభతరం చేశాయి. అలాగే ఆపిల్ ఉత్పత్తుల తయారీ పర్యావరణ వ్యవస్థకు సహాయక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీఎల్ఐ పథకం కింద భారతదేశంలో ఐఫోన్ అసెంబ్లీని పెంచే ఈచర్యలు మేక్ ఇన్ ఇండియా చొరవకు అనువుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశాన్ని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఉంచడానికి ఆపిల్ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు.



పెంచే సామర్థ్యంతో పని చేస్తామని ఆపిల్ ప్రతినిధులు చెబుతున్నారు. గ్లోబల్ ఐఫోన్ విక్రయాలు 2023-24 స్థాయిలకు అనుగుణంగా ఉంటే ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.ఆపిల్ ప్రస్తుత ఉత్పత్తి విలువ 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారతదేశం ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరి మాణంలో సుమారు 1214 శాతం వాటాను

## సగిలిటీ ఇండియా రూ.2,107 కోట్ల సమీకరణ

**ముంబై, నవంబరు 12:** సగిలిటీ ఇండియా కంపెనీ ఐపీవో మంగళవారం మొదలైంది. సగిలిటీ కంపెనీ షేర్లు 3.53 శాతం ప్రీమియం రేటుతో ఒక్కోటి రూ.31.06 వద్ద తమ ప్రయాణాన్ని మార్కెట్లో స్టార్ట్ చేశాయి. వాస్తవానికి కంపెనీ ఐపీవో ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును గరిష్ఠంగా రూ.30 ధరకు విక్రయించబడ్డాయి. వాస్తవానికి గ్రేమార్కెట్లో ప్రీమియం కంటే మెరుగైన ధరకు మార్కెట్లో అడుగుపెట్టడం ఆరోగ్యకరమైనదిగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కంపెనీ ఐపీవోలో గౌతమ్ అదానీ గ్రూప్‌కు చెందిన కంపెనీ అదానీ ప్రాపర్టీస్ కూడా ఐపీవోకి ముందే పెట్టుబడులు పెట్టింది. కంపెనీలో అదానీ రూ.20 కోట్లను పెట్టుబడిగాపెట్టారు. సగిలిటీ కంపెనీ మార్కెట్ల నుంచి ఐపీవో ద్వారా రూ.2,106.60 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే కంపెనీ ఐపీవోకి ముందుగానే తొమ్మిది మంది ఇన్వెస్టర్ల నుంచి దాదాపు రూ.366 కోట్లను సమీకరించింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపీవోలో కంపెనీ 70.22 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.28 30గా నిర్ణయించింది. అలాగే కంపెనీ తన లాట్ పరిమాణాన్ని 500 షేర్లుగా ఉంచింది. దీంతో




రిటైల్ ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలుకు కనీసం రూ.15 వేలు ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది. తాజా ఐపీవోలో కంపెనీ తన ఉద్యోగులకు దాదాపు 19 లక్షల ఈక్విటీ షేర్లను రిజర్వు చేసింది. వారికి షేర్లను ఇష్యూ ధర కంటే రూ.2 తగ్గింపు రేటుకు విక్రయించింది. సగిలిటీ ఇండియా లిమిటెడ్ గతంలో బెర్క్‌మీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడేది. చెల్లింపుదారులకు ఆరోగ్య సంరక్షణకేంద్రీకృత పరిష్కారాలు, సేవలను అందిస్తుంది.


## డొమినోస్ నికర లాభం డౌన్

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఫాస్ట్ ఫుడ్ చైన్ దిగ్గజం జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు వెల్లడయ్యాయి. జులై-సెప్టెంబర్‌లో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.67 కోట్లకు పరిమితమైంది. (2023-24) ఇదే కాలంలో రూ.97కోట్లకుపైగా ఆర్జించింది. డొమినోస్ పిజ్జా, డంకిన్ స్టోర్ల కంపెనీ మొత్తం అమ్మకాలు మాత్రం రూ.1,955 కోట్లకు చేరాయి. గత రెండవ త్రైమాసికంలో రూ.1,369 కోట్ల టర్నోవర్ మొత్తం వ్యయాలు సైతం రూ.1,290 కోట్ల నుంచి రూ.1,896 కోట్లకు పెరిగాయి. అయితే ఫలితాలు పోల్చి చూడతగదని కంపెనీ గుర్తించింది. సొంత అనుబంధ సంస్థ జూబిలెంట్ ఫుడ్ నెదర్లాండ్స్ బీవీ 2024 మార్చికల్లా డీపీ యూరేషియా ఎన్‌ఫీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసినందుకు ఈ సందర్భంగా ప్రస్తావించబడింది. ఈ కాలంలో 139 స్టోర్లను కొత్తగా జత చేసుకున్నట్లు కంపెనీ దేశీయ ఆదాయం 8 శాతం పుంజుకుని రూ.1,467 కోట్లకు చేరింది. అంతర్జాతీయ అమ్మకాలు దాదాపు రూ.461 కోట్లకు చేరాయి. ఫలితాల నేపథ్యంలో జూబిలెంట్ ఫుడ్ షేరు బీఎస్ఈలో ఒక శాతం నీరసించి రూ.602 వద్ద ముగిసింది.




## ఐనాక్స్ విండ్‌కు భారీ ఆర్డర్

**ముంబై, నవంబరు 12:** విండ్ ఎనర్జీ రంగంలో పరిష్కారాలను అందిస్తున్న ఐనాక్స్ విండ్ లిమిటెడ్ కంపెనీ తాజాగా కంపెనీ కాంటినమ్ గ్రీన్ ఎనర్జీ నుంచి 87 మెగావాట్ల ఆర్డర్‌ను అందుకున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. దీంతో కంపెనీ షేర్లు నష్టాల్లో నుంచి లాభాల్లోకి చేరుకోవటానికి దోహదపడ్డాయి. కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.205.40 వద్ద కొనసాగాయి. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం రూ.26,740 కోట్లుగా ఉంది. కాంటినమ్ నుండి రిపీట్ ఆర్డర్ పొందినట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్‌ను గుజరాత్, రాజస్థాన్‌లలో కంపెనీ అమలు చేయనుందని తెలుస్తోంది. తాజా ఆర్డర్ ద్వారా కాంటినమ్ నుంచి మొత్తం క్యుములేటివ్ ఆర్డర్‌లు 700 మెగావాట్లకు చేరుకోనున్నాయి. ఇదే క్రమంలో ఐనాక్స్ విండ్ మెత్తం ఆర్డర్ బుక్‌ను 3.4 బిజూ కంటే ఎక్కువకు చేరుకుంటుందని తెలుస్తోంది. తాము స్పెక్ట్రమ్‌లోని కస్టమర్ల నుండి బలమైన డిమాండ్ కలిగి ఉన్నట్లు గ్రూప్ సీఈవో కైలాష్ తారాచందానీ పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు హైబ్రిడ్/రౌండ్‌ది క్లాక్/లో ఉన్నారు. ఎఫ్‌డిఆర్‌టి సొల్యూషన్ పవన సామర్థం ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. గడచిన ఏడాది కాలంలో ఐనాక్స్ స్టాక్ తన పెట్టుబడి దారులకు మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు ఏకంగా 220 శాతానికిపైగా రాబడులను అందుకున్నారు. ఇక దీర్ఘకాలిక పెట్టుబడిదారులు సైతం కంపెనీ షేర్ల నుంచి మల్టీ ఫోల్డ్ రాబడులను పొందారు. ఐదేళ్ల కాలంలో పెట్టుబడిదారులు 2381 శాతం అద్భుతమైన రాబడిని అందుకున్నారు. ప్రస్తుతం స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.261.90గా ఉండగా, 52 వారాల కనిష్ఠ ధర రూ.60.20 వద్ద కొనసాగుతోంది.



## 90వేల డాలర్లకు బిట్‌కాయిన్

**వాషింగ్టన్, నవంబరు 12:** అమెరికా తదుపరి అధ్య క్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధిం చడంతో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ జోరు మీదుంది. క్రిప్టోకరెన్సీలకు అనుకూలంగా ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలు ఉండొచ్చన్న అంచనాలతో దీని విలువ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో బిట్‌కాయిన్ విలువ చరిత్రలోనే తొలిసారి ఏకంగా 90వేల డాలర్లకు చేరువైంది. ఈ భూమ్మీదనే అమెరికాను క్రిప్టో రాజధానిగా మారుస్తానంటూ కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. దీంతో మార్కెట్లలో ఈ కాయిన్ ర్యాలీ కొనసాగింది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో దీని విలువ 89,637 డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.75 లక్షలకు పైమాటే)వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. ఇదే ఉత్సాహం కొనసాగితే ఈ యేడాది చివరికి బిట్ కాయిన్ విలువ లక్ష డాలర్లను దాటొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.ట్రంప్ అధ్యక్షుడిగా విజయంసాధించిన తర్వాత నుంచి ఈ క్రిప్టో కరెన్సీ విలువ 30శాతంపైనే పెరిగింది. త్వరలో అగ్రరాజ్యంలో వడ్డీరేట్లు మరింత తగ్గొచ్చనే సంకేతాలు కూడా తాజా ర్యాలీకి దోహదం చేస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.